RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 137 శనివారం, నవంబర్ 07, 2026 , పేజీలు - 12 వెల : 2/-

కొడంగల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి

మెగా ప్లాన్..

- సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజుల కొడంగల్ పర్యటన ఖరారు
- సుమారు రూ.9100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- రైతు మేళా, పరిశ్రమలు, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి



హైదరాబాద్: తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. నియోజకవర్గ రూపురేఖలను మార్చే లక్ష్యంతో సుమారు రూ.9,100 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా నవంబర్ 7, 8, 9 తేదీల్లో ఆయన కొడంగల్‌లో కీలక పర్యటన చేపట్టనున్నారు. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారీ ఎత్తున శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముఖ్య మంత్రి పర్యటన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. ఈ పర్యటనలో భాగంగా రెండు రాత్రులు ఆయన కొడంగల్‌లోనే

మిగతా 2లో...

కుర్చీలో ఆర్టీసీ డీఎం, నేలపై కార్మికులు..

మంత్రి పొన్నం సీరియస్!



హైదరాబాద్ : సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం) వ్యవహారశైలిపై తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. కార్మికులతో సమావేశమైన సమయంలో డీఎం కుర్చీలో కూర్చోగా, కార్మికులు నేలపై కూర్చున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన ఘటనపై ఆయన పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

మిగతా 2లో...

'ఇది కేవలం ఓట్ల చోరీ కాదు

పౌరుల హక్కుల చోరీ'



న్యూ ఢిల్లీ : ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆధార్ కార్డుకు బదులుగా ఓటర్ ఐడీ కార్డుతో ముడిపెట్టాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. దీని వెనుక పౌరుల ఓటు హక్కును, ప్రాథమిక హక్కులను కాలరాసి శాశ్వతంగా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండే లోతైన కుట్ర దాగి ఉందని ఆరోపించారు. బీజేపీకే మెజారిటీ వచ్చేలా ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నారని, ఇప్పుడు అదే జాబితా ఆధారంగా ప్రజలకు సంక్షేమ

మిగతా 2లో...

బాలరాజు యాదవ్ అరెస్ట్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అరెస్టుపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రాజకీయ విమర్శలకు పోలీసు కేసులతో బదులివ్వడం దుర్మార్గవ ని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరని హెచ్చరించారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ భార్య ఇందుజా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బాలరాజు యాదవ్‌ను అరెస్టు చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్ రావులపై బల్మూర్ వెంకట్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బాలరాజు యాదవ్ ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై అట్రాసిటీ కేసు

మిగతా 2లో...

ఒక్క ఎకరం అమ్మినట్టు నిరూపించినా

ఊడిగం చేస్తా

- ప్రభుత్వానికి మాధవరం కృష్ణారావు సవాల్



హైదరాబాద్: కూకట్‌పల్లి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బహిరంగ సవాల్ విసిరారు. కూకట్‌పల్లిలో తాము ఒక్క ఎకరం భూమి అమ్మినట్లు

మిగతా 2లో...

మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ

పాస్ ధరల్లో భారీ తగ్గింపు

- నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500 నుంచి రూ.4,000కి తగ్గింపు
- రోజువారీ పాస్ ధరను రూ.400 నుంచి రూ.275కి తగ్గించిన సర్కార్
- దీపావళి కానుక ఈ నెల 8 నుంచి అమలులోకి రానున్న కొత్త ధరలు



హైదరాబాద్: హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉద్దేశించిన కామన్ పాస్ ధరలను భారీగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త ధరలు నవంబర్ 8 నుంచి అమలులోకి రానున్నాయి.తాజా నిర్ణయంతో గతంలో రూ. 8,500గా ఉన్న నెలవారీ కామన్ పాస్ ధర ఇప్పుడు రూ. 4,000కి తగ్గింది. ఇందులో రూ. 3,000 మెట్రోకు, రూ. 1,000 టీజీఎస్ఆర్టీసీకి కేటాయించారు. ఈ పాస్‌తో నెలలో 50 రౌండ్ ట్రిప్పులు చేసేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా రూ. 400గా ఉన్న రోజువారీ పాస్ ధరను రూ. 275కి తగ్గించారు. ఇందులో రూ. 200 మెట్రోకు, రూ. 75 ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుంది. ఈ పాస్‌పై రోజుకు నాలుగు సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో...

పుష్కరాల పనుల్లో

ఆలస్యం వద్దు.



అధికారులకు మంత్రి లక్ష్మణ్ ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 6: తెలంగాణలో 2027 గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు ఇబ్బందులకు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై మంత్రి అడ్డూరి లక్ష్మణ్ (శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరుగనున్నట్లు వెల్లడించారు. పుష్కరాల పనుల్లో జాప్యానికి తావివొద్దని.. నిర్దేశిత గడువులోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే లక్షలాది భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు.లాగే ధర్మపురి, కోటిలింగాల అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష జరిపారు. పనుల నాణ్యతలో రాజీపడొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శాఖల మధ్య సమన్వయంతో

మిగతా 2లో...

బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే..

రైతులతో ముఖాముఖి



- తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు బాపట్ల చేరుకున్న సీఎం
- ఏరియల్ సర్వే ద్వారా మరోసారి నష్టాన్ని అంచనా వేసిన చంద్రబాబు
- జిల్లెలమూడి వద్ద డ్రెయిన్ల నష్టంపై సమీక్ష

బాపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన శుక్రవారం బాపట్ల జిల్లాకు చేరుకున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ఆయన, మార్గమధ్యంలో ఏరియల్ సర్వే ద్వారా తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను మరోసారి పరిశీలించారు. అనంతరం సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ అయ్యారు.ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో బాపట్ల మండలం జిల్లెలమూడి వంతెన వద్దకు బయలుదేరారు. అక్కడ తుపాను ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న డ్రెయిన్లను పరిశీలించి, వాటి పునరుద్ధరణ పనులపై నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

మిగతా 2లో...

తెలంగాణ పోలీసుల ఆరోగ్యం కోసం

'ఫిట్ కాప్'.

- త్వరలో అందుబాటులోకి హెల్త్ యాప్
- ప్రత్యేక కాల్ సెంటర్ ద్వారా వైద్య సాయం, కౌన్సెలింగ్ ఏర్పాటు
- వ్యాధులు ముదరక ముందే గుర్తించి చికిత్స అందించడమే లక్ష్యం



హైదరాబాద్ : తెలంగాణ పోలీస్ శాఖ తమ సిబ్బంది ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరిచేందుకు ఒక కీలకఎ ైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 90 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది కోసం 'ఫిట్ కాప్' అనే సమగ్ర ఆరోగ్య నిర్వహణ యాప్‌ను తీసుకురా నున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ శుక్రవారం ప్రకటించారు. విధి నిర్వహణలో తీవ్రమైన ఒత్తిడి, సమయాభావం కారణంగా సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి పెట్టలేకపోతు న్నారని, ఈ యాప్ ఆ లోటును భర్తీ చేస్తుందని ఆయన తెలిపారు.హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, ఇతర సంస్థల సహకారంతో 'టీజీ ఫిట్‌కాప్' పేరుతో ఈ పోలీస్ హెల్త్ మేనేజ్‌మెంట్ ప్రొఫైల్ సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. రాబోయే 30 నుంచి 45 రోజుల్లో దీన్ని అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు డీజీపీ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ యాప్ ద్వారా సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్య వివరాలను నమోదు చేయవచ్చు.

మిగతా 2లో...

60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు..

ప్రభుత్వం తీసుకుంది 18 టీఎంసీలే:

- కరవుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్న హరీశ్‌రావు
- పరిస్థితిని 'రేవంత్ వృష్టి'గా అభివర్ణన
- దేవాదుల నుంచి 18 టీఎంసీలే ఎత్తిపోశారని ఆరోపణ
- కల్వకుర్తి మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదు



హైదరాబాద్ : రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే

మిగతా 2లో...

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు..

100 లీటర్ల సీజ్



హైదరాబాద్, నవంబర్ 6: భాగ్యనగరంలో కల్తీ పాల తయారీ కలకలం రేపుతోంది. కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు పక్కా సమాచారంతో సదరు కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై ఎస్‌వోటీ మహేశ్వరం జోన్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైడ్రోజన్

మిగతా 2లో...

సంపాదకీయం

అన్నదాతను కాటేసిన వరుస తుపాన్లు!

● పంట నష్టాలతో రైతులకు తీరని వేదన..
ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే!



ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మనిషి చేతుల్లో లేని పని. అయితే ముందస్తు హెచ్చరికలు, అప్రమత్తత, సమర్థవంతమైన సహాయక చర్యల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను వరుసగా వణికించిన అర్నబ్, మురసు తుపాన్లు ఈ విషయాన్ని మరోసారి నిరూపించాయి. భారీ వర్షాలు, ప్రచండ గాలులు, వరదలతో జనజీవనం అస్తవ్యస్తమైనప్పటికీ ముందస్తు హెచ్చరికల వల్ల ప్రాణనష్టాన్ని కొంతవరకు నియంత్రించగలిగారు. కానీ రైతులకు జరిగిన అపార పంట నష్టాన్ని పూడ్చడం ఇప్పుడు ప్రభుత్వాల ముందున్న అతిపెద్ద సవాలు.అక్టోబర్ 28న ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకిన అర్నబ్ తుపాను తీవ్ర విధ్వంసం సృష్టించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం 3.52 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, మరో 23,383 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. సుమారు 4.63 లక్షల మంది రైతులు నష్టపోయారు. ఈ తుపాను కారణంగా ఏడుగురు మరణించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో ప్రాథమికంగా రూ.4,764 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.అర్నబ్ తుపాను ప్రభావం నుంచి రైతులు కోలుకోకముందే మురసు తుపాను మరోసారి విరుచుకుపడింది. నవంబర్ 3న తీరాన్ని దాటిన ఈ తుపాను కారణంగా 50,473 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 69,828 మంది రైతులు నష్టపోయారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రూ.324.22 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ఈ తుపాను కారణంగా మరో ఇద్దరు మరణించారు. తెలంగాణలోనూ మురసు ప్రభావంతో ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి వరి, పత్తి వంటలు దెబ్బతిన్నాయి.ఈ విపత్తుల సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినియోగించిన రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సాంకేతిక పరిజ్ఞానం ప్రత్యేకంగా ప్రస్తావించదగినది. తుపాను తీరాన్ని తాకడానికి ఆరు రోజుల ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశారు. 7.23 కోట్ల మంది మొబైల్ వినియోగదారులకు హెచ్చరికలు పంపించారు. 34,716 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. 2,199 తుపాను ఆశ్రయ కేంద్రాలను సిద్ధం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ, వాట్సాప్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, తక్షణ పరిష్కారం వంటి చర్యలు విపత్తు నిర్వహణలో సాంకేతికత ప్రాధాన్యతను చాటాయి. ప్రకృతి విపత్తుల సమయంలో సరైన సమాచారం అందించడం ప్రాణాలను కాపాడే ఆయుధంగా మారుతుందని ఈ అనుభవం స్పష్టం చేసింది.తెలంగాణలోని ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్ద చోటుచేసుకున్న ఘటన సహాయక సిబ్బంది సాహసానికి నిదర్శనం. వరద నీటిలో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖలకు చెందిన పది మంది సిబ్బంది పడవలు బోల్తాపడటంతో గల్లంతయ్యారు. అయితే రాత్రంతా సాగిన గాలింపు చర్యల అనంతరం ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వారందరినీ సురక్షితంగా రక్షించారు. విపత్తుల సమయంలో సహాయక సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం.అయితే తుపాన్ల వల్ల జరిగిన పంట నష్టాన్ని కేవలం గణాంకాలుగా చూడలేం. నెలల తరబడి కష్టపడి, అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట చేతికందే సమయంలో నీటిపాలైతే రైతు పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవాలి. ఒకవైపు పెట్టుబడి నష్టం, మరోవైపు అప్పుల భారం, ఇంకోవైపు కుటుంబ పోషణ బాధ్యతలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఆర్థికంగా కుదేలవుతున్న పరిస్థితుల్లో వారికి అండగా నిలవడం ప్రభుత్వాల బాధ్యత.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు ప్రాధాన్యత పెరుగుతోంది. వరదలు, తుపాన్లు, అకాల వర్షాలు, పంట కోత అనంతర నష్టాలకు కూడా ఈ పథకం ద్వారా బీమా రక్షణ కల్పించే నిబంధనలు ఉన్నాయి. అయితే బీమా ప్రయోజనం పొందాలంటే రైతు బీమా పరిధిలో ఉండటం, సంబంధిత పంట, ప్రాంతం నోటిఫికేషన్‌లో ఉండటం వంటి నిబంధనలు వర్తిస్తాయి. బీమా పరిహారం చెల్లింపుల్లో జాప్యం, పంట నష్టం అంచనాలపై వివాదాలు రైతులకు ఇబ్బందిగా మారుతున్నాయి. కాగితాలకే పరిమితమైన బీమా భరోసా క్షేత్రస్థాయిలో రైతుకు సకాలంలో అందినప్పుడే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుంది.రెండు తుపాన్ల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్, భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్న తెలంగాణ రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. కేంద్ర బృందాల పర్యటనలు, పంట నష్టం అంచనాల ప్రక్రియలను వేగవంతం చేసి తగిన ఆర్థిక సాయం విడుదల చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే నిర్వహించి, నష్టపోయిన ప్రతి అర్హ రైతును గుర్తించాలి. బీమా పరిధిలో ఉన్నా, లేకపోయినా నష్టాన్ని బట్టి తగిన పరిహారం అందించాలి. పరిహారం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలి.ప్రకృతి విపత్తులను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోవచ్చు. కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడం, నష్టపోయిన ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వాల చేతుల్లోనే ఉంది. విపత్తుల వేళ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో, విపత్తు అనంతరం రైతుల జీవితాలను నిలబెట్టేందుకు ఆర్థిక భరోసా కల్పించడం కూడా అంతే అవసరం. రైతు దేశానికి వెన్నెముక. ఆ వెన్నెముక విరిగిపోకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. రైతు కన్నీరు తుడిచినప్పుడే ప్రభుత్వాల సహాయక చర్యలకు నిజమైన సార్థకత చేకూరుతుంది.



(మొదటి పేజీ తరువాయి)

కొడంగల్ అభివృద్ధికి సీఎం

బస చేయనున్నారు. మూడు రోజుల పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి.
నవంబర్ 7 (శనివారం):
ఉదయం 11 గంటలకు హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.అనంతరం రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారు. ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహిస్తారు.
పారిశ్రామికవేత్తలతో సమావేశమై, పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు.
రాత్రికి కొడంగల్‌కు చేరుకుని అక్కడే బస చేస్తారు.
నవంబర్ 8 (ఆదివారం):
హకీంపేటలో స్వయం సహాయక సంఘాల (గ్రూప్+) మహిళలతో సమావేశమవుతారు.
ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.
హకీంపేటలో నూతనంగా నిర్మించిన పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రూప్ జ) భవనాలను ప్రారంభిస్తారు.బొంరాస్‌పేట, కొడంగల్, దుద్యాల మండలాల్లో పోలీస్ స్టేషన్లు, ఇతర ప్రభుత్వ భవనాలను ప్రారంభిస్తారు.నాచారం వద్ద రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2 పనులకు శంకుస్థాపన చేస్తారు.కోస్గిలో సైన్స్ మ్యూజియం, దౌలతాబాద్‌లో జూనియర్ కళాశాల, బాలంపేటలో పీహెచ్‌సీని ప్రారంభిస్తారు.
రాత్రి కొడంగల్‌లోనే బస చేస్తారు.
నవంబర్ 9 (సోమవారం):
ఈ మూడు రోజుల పర్యటనలో మొత్తం రూ.9,053.48 కోట్ల విలువైన 13 కీలక అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు.పర్యటన ముగింపులో భాగంగా హకీంపేటలో ఏర్పాటు చేసే భారీ రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.ఈ పర్యటన ద్వారా కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది.

కుర్చీలో ఆర్టీసీ డీఎం, నేలపై కార్మికులు..

ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "సిద్దిపేట డిపోలో జరిగిన ఘటన నా దృష్టికి వచ్చింది. ఈ అంశంపై తక్షణమే ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించాను. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి" అని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. "ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం. సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులను గౌరవంగా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉంది. వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా సహించే ప్రసక్తే లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా, అగౌరవంగా ప్రవర్తించే అధికారులపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని పొన్నం ప్రభాకర్ గట్టిగా హెచ్చరించారు. అధికారులు తమ పరిధిలో కార్మికులతో గౌరవప్రదంగా, బాధ్యతాయుతంగా మెలగాలని ఆయన హితవు పలికారు.

'ఇది కేవలం ఓట్ల చోరీ కాదు

పథకాలు ఇవ్వాలా వద్దా అనేది నిర్ణయించబోతున్నారని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు అనేది పౌరుల హక్కు అని, పేదవాడి పెన్షన్‌ను ఓటర్ కార్డుకు బానిసగా మార్చలేరని ఆయన తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఈ హక్కుల చోరీని తాము ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబోమని తేల్చిచెప్పారు. గల్లీకో సంస్థ ఐదు నిమిషాల్లోనే ఆధార్ కార్డులు తయారు చేసి ఇస్తోందని, అందుకే ఆధార్ బదులు బయోమెట్రిక్, ఓటర్ ఐడీ ఆధారంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కేంద్రమంత్రి లలన్‌సింగ్ మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ పంచుకున్నారు."ఎస్ఐఆర్ ముసుగులో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగిస్తున్నారు. దీన్ని ఆపకపోతే, ఇంకా ఎంతమంది పేర్లను తొలగిస్తారో తెలియదు. బీజేపీని గద్దె దించాలని నిర్ణయించుకున్న వారి పేర్లను ప్రత్యేకంగా ఎంపిక చేసి తొలగిస్తారు. పేరు తొలగిస్తే ఓటు పోయినట్టే, ఓటు పోతే హక్కులు పోయినట్టే. ఫలితంగా ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకునే వ్యవస్థ పోయి, ప్రభుత్వమే తనకు నచ్చిన ప్రజలను ఎన్నుకునే పరిస్థితి వస్తుంది. ఈ రోజు పంచాయతీ రాజ్ పథకాలతో మొదలుపెట్టి, రేపు రేషన్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఇళ్లు, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్లకు కూడా దీన్ని వర్తింపజేస్తారా? పేదవాడి పెన్షన్ ఓటర్ కార్డుకు బానిస కాకూడదు. ఇదంతా ఎన్నికల్లో గెలవడానికి చేసే రాజకీయాలు కాదు, ఎన్నికలను దొంగిలించడానికి ఏర్పాటు చేసిన శాశ్వత వ్యవస్థ. ఈ కుట్ర చాలా లోతుగా పాతుకుపోయింది. అసలు ఓటర్ల జాబితాలు నిష్పక్షపాత ఎన్నికల సంఘం చేతిలో ఉండాలి, కానీ ఇప్పుడు అవి 'మోదీ ప్రభుత్వ ఉద్యోగి అయిన జ్ఞానేశ్? కుమార్' చేతిలో ఉన్నాయి. ఓట్ల దొంగతనంలో బీజేపీతో కుమ్మక్కైన అతడిని 'సాక్ష్యాలతో సహా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాం."కాలుష్య నివారణకు సంస్కరణలు అవసరంఇదిలా ఉండగా, దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో కాలుష్యం కోరలు చాస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాలుష్యాన్ని నివారించడానికి, దాదాపు ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన జాతీయ స్వచ్ఛా వాయు కార్యక్రమానికి తక్షణ సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ విశ్లేషణ ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్య సంక్షోభం మరింత తీవ్రంగా ఉందని మాజీ పర్యావరణ మంత్రి అన్నారు.పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజల అవస్థలుమరోవైపు, దేశంలోని సాధారణ ప్రజలు ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల), అప్పుల ఊబిలో కూరుకుపోయారని కాంగ్రెస్ ఆరోపించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో బీజేపీని ఓడించి, పెరుగుతున్న ధరలపై తమ నిరసనను తెలియజేసే బాధ్యత ఇప్పుడు ఆయా రాష్ట్రాల ఓటర్లపైనే ఉందని పేర్కొంది. మోదీ ప్రభుత్వ హయాంలో సామాన్యుల జీవితాలు ద్రవ్యోల్బణం, అప్పుల్లో చిక్కుకుపోయాయని కాంగ్రెస్? ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆరోపించారు. కూరగాయలు, పండ్లు, పప్పులు, వంట నూనె, పాలు, పిండి వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారంతో పేద, మధ్యతరగతి ప్రజల నడుము విరిగిపోతోందని అన్నారు.



మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ

ఆదేశాల మేరకు ఈ ధరలను సవరించినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిత్య ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలు ఎక్కువగా ప్రజా రవాణాను వినియోగించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు.కాగా, మెట్రో, ఆర్టీసీ ప్రయాణాల కోసం ఒకే కార్డును వినియోగించే ఈ కామన్ పాస్‌ను అక్టోబర్ ప్రారంభంలో ప్రవేశపెట్టారు. అయితే, అప్పట్లో నిర్ణయించిన ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని ప్రయాణికుల నుంచి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

తెలంగాణ పోలీసుల

మధుమేహం, రక్తపోటు, బాడీ మాస్ ఇండెక్స్ (దీవీ×), జీవనశైలి అలవాట్లు, ధూమపానం, మద్యపానం వంటి కీలక సమాచారాన్ని సేకరిస్తారు.సిబ్బంది తమ మొబైల్ ఫోన్ నంబర్‌తో ఈ సిస్టమ్‌లోకి లాగిన్ కావచ్చు. వారు అందించిన సమాచారం ఆధారంగా వారిని తక్కువ, మధ్యస్థ, అధిక రిస్క్ గ్రూపులుగా వర్గీకరిస్తారు. ఈ రిస్క్ అసెస్‌మెంట్ ద్వారా ఎవరికి తక్షణ వైద్య సహాయం అవసరమో గుర్తిస్తారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సల్మాన్ మాట్లాడుతూ, రిస్క్ స్థాయిని బట్టి ప్రత్యేక కాల్ సెంటర్ ద్వారా సిబ్బందిని సంప్రదిస్తామని తెలిపారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు, ఆసుపత్రిలో చికిత్స, ఆరోగ్య సలహాలు, కౌన్సెలింగ్ అందిస్తామని వివరించారు.

60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు..

కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. "ఇది అతివృష్టి కాదు.. అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదుల్లో పుష్కలంగా నీళ్లున్నా.. పంపులు నడిపి పొలాలకు నీటిని అందించలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా ఎండగడతామని హెచ్చరించారు.
దేవాదుల ప్రాజెక్టు ద్వారా 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలకే పరిమితమైందని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నీటిని దిగువకు వదిలేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు వాటిని ఒడిసిపట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. శ్రీశైలంలో తగినంత నీరు ఉన్నా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద పూర్తిస్థాయిలో మోటార్లు నడపడం లేదని విమర్శించారు.

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు..

కాకుండా ఇలా తయారు చేసిన కల్తీ పాలను హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో బయటపడింది.కల్తీ పాల తయారీ, సరఫరా చేస్తున్న ఆండే శ్రీశైలంను(43) ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు శ్రీశైలం.. పోచారం గ్రామంలో నివాసం ఉంటూ పాల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో100 లీటర్ల కల్తీ పాలతో పాటు1 లీటర్ హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడి ప్యాకెట్లు 35(ఒక్కోటి కిలో) అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కల్తీ పాలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారి పట్ల కఠిన చర్యలు తప్పని పోలీసులు హెచ్చరించారు.

బాలరాజు యాదవ్ అరెస్ట్..

పెట్టడం రాజకీయ కక్ష సాధింపేనని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.ఈ అరెస్టుపై కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "రాజకీయ విమర్శలకు సమాధానం రాజకీయంగానే చెప్పాలి తప్ప పోలీసు కేసులతో కాదు. అరెస్టు పేరుతో బాలరాజు యాదవ్‌ను సిటీ అంతా తిప్పుతూ ఆయన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గం. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరు" అని కేటీఆర్ పేర్కొన్నారు.బాలరాజు యాదవ్‌పై పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును కాలరాయలేరని హితవు పలికారు. ఈ అరెస్టును బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కూడా ఖండించారు.

పుష్కరాల పనుల్లో ...

పనులను వేగవంతం చేయాలన్నారు. ఘాట్లు, రహదారులు, పార్కింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులకు మంత్రి సూచించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. గోదావరి పుష్కరాల కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.1,000 కోట్ల కేటాయించినట్లు తెలిపారు. ధర్మపురి అభివృద్ధికి సుమారు రూ.226 కోట్లతో పనుల ప్రణాళిక రూపొందించామని చెప్పారు.

బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే..

అనంతరం ముఖ్యమంత్రి పత్తిపాడు నియోజకవర్గంలోని రేటూరు గ్రామానికి వెళతారు. ఆ గ్రామంలో తుపాను కారణంగా నీట మునిగిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. పంట నష్టపోయిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి భరోసా ఇవ్వనున్నారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, సహాయక చర్యలను వేగవంతం చేయడంపై ఈ పర్యటనలో సీఎం దృష్టి సారించారు.

ఒక్క ఎకరం అమ్మినట్టు నిరూపించినా

నిరూపిస్తే, వారి ఇంట్లో ఊడిగం చేయడానికి సిద్ధమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము పోరాడి సాధించిన మియాపూర్ భూములపై కోర్టు ఆర్డర్ కాపీ రాకముందే ప్రభుత్వం వేలానికి సిద్ధమైందని మాధవరం ఆరోపించారు. హౌసింగ్ బోర్డుకు చెందిన భూములను కూడా ఇష్టానుసారంగా అమ్ముతున్నారని, ఇవన్నీ పేదలకు చెందినవని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శిస్తూ, ఆయనకు హైదరాబాద్ నగరంపై కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు."చెరువుల అభివృద్ధికి రూ.50 కోట్లు ఖర్చు పెడుతూ, మరోవైపు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం ఎంతవరకు సమంజసం?" అని మాధవరం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

తెలంగాణకు నీటి గండం!

తెలంగాణ రాష్ట్రం మరోసారి తీవ్ర నీటి సంక్షోభం దిశగా పయనిస్తోంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆశించిన స్థాయిలో వర్షాలు కురిపించకపోవడం, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా పడిపోతుండగా, మరోవైపు చెరువులు, కుంటలు, బావులు, బోర్లు అడుగంటుతున్నాయి. ఫలితంగా వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం కనిపిస్తోంది.ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో సాధారణంగా నమోదుకావాల్సిన 740.6 మిల్లీమీటర్ల వర్షపాతానికి బదులుగా 615.5 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. అంటే 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 18 జిల్లాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్నాయి.



అనేక ప్రాంతాల్లో వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంటల సాగు విస్తీర్ణం తగ్గింది. సాగు చేసిన పంటలకు సైతం అవసరమైన నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన జలాశయాలైన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, సింగూరు, నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్‌లలో నీటి నిల్వలు తగ్గిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మొత్తం 585 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రధాన, మధ్యతరహా ప్రాజెక్టుల్లో ప్రస్తుతం 179.63 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు అంచనాలు చెబుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే నీటి లభ్యత గణనీయంగా తగ్గడంతో రాబోయే వేసవిలో తాగునీటి సరఫరా ఎలా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు పట్టణాలు, గ్రామాల్లో తాగునీటి అవసరాలు తీర్చడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారనుంది.భూగర్భ జలాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. రాష్ట్రంలో సగటు భూగర్భ జలమట్టం 8.28 మీటర్ల లోతుకు పడిపోయింది. గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే 3.86 మీటర్ల మేర తగ్గింది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మహబూబాబాద్ జిల్లాల్లో నీటిమట్టాలు గణనీయంగా

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి
చెకుముకి గోడపత్రికను ఆవిష్కరించిన మండల విద్యాధికారులు



జహీరాబాద్ నవంబర్ 6 ప్రజాబలం ప్రతినిధి: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించిన గోడపత్రికను జహీరాబాద్, మొగడంపల్లి మండల విద్యాధికారులు మానయ్య, వెంకటేశం సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మండల విద్యాధికారి మానయ్య మాట్లాడుతూ.. చెకుముకి సైన్స్ పరీక్షలు విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రంపై అవగాహన పెంపొందించడంతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చేందుకు దోహదపడతాయని అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న నూతన ఆవిష్కరణలపై విద్యార్థుల్లో ఆసక్తి, స్ఫూర్తి కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పరీక్షల్లో ప్రతి పాఠశాల నుంచి 8, 9, 10వ తరగతుల విద్యార్థులందరూ పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఎం. రామచయ్య, ప్రధాన కార్యదర్శి సువర్ణ, డివిజన్ చెకుముకి కన్వీనర్ ముకుంద్, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఐ. ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

- ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు, రూ.5 వేల తక్షణ ఆర్థిక సాయం అందజేత
- బాధిత కుటుంబాలకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06: ఆకస్మిక వరదలతో తీవ్రంగా నష్టపోయిన పేద కుటుంబాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అండగా నిలిచారు. సత్తుపల్లి పట్టణ శివారులోని కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో వరదల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి తక్షణ సహాయం అందజేశారు.బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, దిండు, దుప్పట్లు, పరుపులు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించి కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. ఆకస్మిక వరదలతో సర్వం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ కాలనీ సమీపంలోని లారీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలోకి వరద నీరు చేరడంతో 70కి పైగా లారీల ఇంజిన్లు దెబ్బతిని భారీ ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. లారీ యజమానులు కూడా తీవ్రంగా నష్టపోయారని, వారికి సైతం ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.వరదలతో జీవనోపాధి, ఆస్తులు కోల్పోయిన పేద కుటుంబాలు, లారీ యజమానులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి న్యాయం చేయాలని సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు.

సీనియర్ పాత్రికేయుడు ఖాదర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల




- స్వర్గీయ ఉష చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి

సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06: సత్తుపల్లి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు ఖాదర్ కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఖాదర్ భార్య ఉష ఇటీవల మృతి చెందడంతో గురువారం వారి నివాసానికి వెళ్లిన మంత్రి తుమ్మల, స్వర్గీయ ఉష చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖాదర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.
ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మంత్రి తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార బ్యాంకుల తోడ్పాటు అభినందనీయం

- కందుకూరులో రైతులకు రుణాలు పంపిణీ చేసిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి..



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్06: రైతుల ఆర్థిక అభివృద్ధికి, వ్యవసాయ రంగ ప్రగతికి సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వేంసూరు మండలం కందుకూరులో ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ఆధ్వర్యంలో రైతులకు రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు రుణాలు అందజేశారు.
ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు చెందిన కందుకూరు, మర్లపాడు, అడసార్లపాడు శాఖల ద్వారా రైతులకు రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులకు ఆర్థిక చేయూత అందించడంలో సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.
ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు అందించడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రైతుల ఆర్థిక పురోగతికి సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, బ్యాంకు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



దామస్తపూర్ జలసిరి మరియు అభివృద్ధి మార్కింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శాంతమ్మ



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 6(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలంధమాస్తాపూర్ గ్రామపంచాయతీలో ఎంపీడీవో శాంతమ్మ సమక్షంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సంతోష్ కుమా రి యాదగిరి అధ్యక్షతన గ్రామపంచాయతీలో వివిధ రకాల జలసిరి మరియు అభివృద్ధి పనులను గుర్తించడము మార్కింగ్ ఇవ్వడము రైతులకు కూలీలకు అవగాహన కల్పించడం సోమవారం నుండి ఎక్కువమంది కూలీలు వచ్చేలా పనులు పెట్టుటకు సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ , ఏపీఓ అంజి రెడ్డి , ఏపీఎం సమ్మయ్య , సీసీ మల్లేశం , టెక్నికల్ అసిస్టెంట్ విష్ణువర్ధన్ రెడ్డి , వెటర్నరీ అసిస్టెంట్ కుమార్ గారు గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప రాణి , ఉపసర్పంచ్ రమేష్, వార్డు నెంబర్ యువ నాయకుడు సుంకి గోపాల్ , మరియుమెంబర్లు రైతులు కూలీలు మొదలగువారు
సమావేశంలో పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధి పనులకే ప్రాధాన్యమివ్వాలి

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే సిమెంట్
- త్వరలో అర్హులకు నూతన పింఛన్లు
- వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు
- రాష్ట్ర పంచాయతీరాజ్, మంత్రి సీతక్క



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06 వెంకటాపురం : శుక్రవారం వెంకటాపూర్ మండలం నారాయణగిరిపల్లెలో ఐటీడీఏ ఏటూరునాగారం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి సీతక్క ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రారంభించారు.అనంతరం రామాంజపురం గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీఆర్ఆర్ ఎస్‌సీపీ, ప్లెయిన్ నిధులు రూ.135 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలను మంత్రి ప్రారంభించారు. అలాగే సీఆర్ఆర్ 2025--26 నిధులు రూ.150 లక్షల అంచనా వ్యయంతో రామాంజపురం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి వినాయక రైస్‌మిల్ పంచముఖాలయం వరకు నిర్మించిన రోడ్డును ప్రారంభించారు.
తదనంతరం వెంకటాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై, లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నారాయణగిరిపల్లె గ్రామపంచాయతీ అభివృద్ధికి ఇప్పటివరకు దాదాపు రూ.కోటిన్నర నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వాడలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించేందుకు పాలకవర్గం సమావేశమై తీర్మానాలు చేయాలని సూచించారు. ఆలయాలకు వెళ్లే దారులతోపాటు గ్రామ అవసరాలను ప్రాధాన్య క్రమంలో గుర్తించి ప్రతిపాదనలు అందజేస్తే, ఆయా పనులకు నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. మహిళా సంఘాల భవనాలు, పాఠశాల ప్రహరీలు, యువతకు గ్రంథాలయ భవనం, చెరువుల కాలువలు తదితర అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించాలని తెలిపారు. గ్రామంలో వివాహాలు నిర్వహించుకునేందుకు ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.
అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇంకా ఇళ్లు లేని అర్హులను గుర్తించి వారికి కూడా ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు అందిస్తోందని పేర్కొన్నారు. నిర్మాణ వ్యయం పేదలకు భారం కాకుండా తక్కువ ధరకు సిమెంట్ అందించే సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.బహిరంగ మార్కెట్‌లో బస్తా సిమెంట్ ధర దాదాపు రూ.300 నుంచి రూ.350 వరకు ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.230 నుంచి రూ.250కే అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సిమెంట్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించి, ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేలా పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో కొత్తగా దాదాపు నాలుగున్నర లక్షల మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి కొత్త లబ్ధిదారులకు పింఛన్లు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో రేషన్‌కార్డులు పొందని అర్హులకు కూడా నూతన కార్డులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు సులభంగా వెంటతీసుకెళ్లేందుకు అనువుగా స్మార్ట్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు.కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని మంత్రి పేర్కొన్నారు. మహిళల పేరు మీద రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందించడం ద్వారా వారికి కుటుంబంలో భద్రతతోపాటు గౌరవం కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. మహిళలు ఆత్మగౌరవంతో జీవించేలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వారి సంక్షేమానికి ప్రాధాన్య మిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు గ్రామ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వారంలో మూడు నుంచి నాలుగు రోజులు ములుగు జిల్లాలోనే పర్యటిస్తూ ప్రజ లకు అందుబాటులో ఉంటున్నట్లు మంత్రి తెలిపారు. సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు సమస్వ యంతో పనిచేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఆదర్శ గ్రామంగా ఎంపికైతే రూ.కోటి నిధులు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, తహసిల్దార్ గిరిబాబు, ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బుగ్గపాడులో అదుపుతప్పి బోల్తాపడిన లారీ.. మహిళకు తీవ్ర గాయాలు



- సకాలంలో స్పందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన 108 సిబ్బంది

సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06: సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో నాగేంద్రస్వామి ఆలయం సమీపంలోని మూలమలుపు వద్ద అన్నపురెడ్డిపల్లి నుంచి వేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో లారీ సమీపంలో ఉన్న అదే గ్రామానికి చెందిన చాపా నాగలక్ష్మి (60) తీవ్రంగా గాయపడ్డారు. ఆమె ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయింది.ప్రమాద సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ గొల్లమందల కృష్ణ, పైలట్ కట్టం మహేష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన మహిళకు అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించి, కాలుకు కట్టు కట్టి స్ప్లింటింగ్ చేశారు. అనంతరం అంబులెన్స్‌లోకి తరలించి సెలైన్, ఆక్సిజన్ అందిస్తూ, ధైర్యం చెబుతూ సత్తుపల్లి ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లి చేర్పించారు.
ప్రమాద సమయంలో వేగంగా స్పందించి బాధితురాలికి సకాలంలో వైద్య సహాయం అందించిన 108 సిబ్బంది సేవలను జిల్లా మేనేజర్ ఆలేటి ప్రణయ్ కుమార్, మూడు జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్, బుగ్గపాడు గ్రామస్తులు అభినందించారు.



కందుకూరులో సింధు హాస్పిటల్ మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభం..

- గ్రామీణ ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయం: మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06:ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో సింధు హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.రాజ్యసభ సభ్యులు, హెటిరో సంస్థల అధినేత బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దార్లపల్లి గ్రామపంచాయతీ సభ సమావేశంలో గ్రామసర్పంచ్ తలారి దుర్గమ్మ బాల్ రాజు



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 6 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం ధర్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ లో ప్రత్యేకసమావేశం, సమావేశంలో ముందస్తు ప్రణాళికగా రాష్ట్రంలో జరుగుతున్న విపత్తు గురించి ఎదుర్కొనేందుకు గ్రామ ప్రజల ందరూ సహకరించాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాలరాజు తెలిపారు ముందుగా ఇంకుడు గుంతలు పొలం వద్ద చిన్న చిన్న కుంటలు పశుగ్రాస్తం జన సంరక్షణ వి బి జి రాంజీ పథకం ప్రణాళిక బద్దంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్లాన్ చేయడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సహకరించి ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లాలని గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాల్రాజ్, ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్స్ ప్రజలు అధికారులు కార్యక్రమంలో పాల్గొని సమావేశం విజయవంతం చేశారని గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాల్రాజ్
తెలిపారు

మర్పల్లి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి బి ఆర్ఎస్ యువ నాయకుడు నీలి శ్రీకాంత్ తెలిపారు



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 6(ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండలం అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మర్పల్లి మండల బి.ఆర్.ఎస్ యువ నాయకుడు నీలి శ్రీకాంత్,పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమం గురించిమాట్లాడారు హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను పట్టభద్రుల ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు.పట్టభద్రుల నియోజకవర్గ ఓటరుగా నమోదుకు ఎన్నికల నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారు ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సాధారణంగా సంబంధిత అర్హత తేదీకి కనీసం మూడు సంవత్సరాల ముందు డిగ్రీ లేదా సమానమైన అర్హత పొందిన వారు సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసితులై ఉంటే పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేసుకునే అర్హత కలిగి ఉంటారని అన్నారు .మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను గుర్తించి, వారికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు పట్టభద్రుడు ఓటరు నమోదుకు దూరం కాకుండా గ్రామాల వారీగా ప్రత్యేక దృష్టి పెట్టి యువత నమోదు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలోసారించాలని మర్పల్లి మండలమాజీ బి ఆర్ఎస్ యువ నాయకుడు నీలి శ్రీకాంత్ తెలిపారు

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీసీలే పాలకులని నిరూపిద్దాం

- ఓటు యుద్ధంతో రాజ్యాధికారం చేపడతాం
- బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించని పార్టీలను శంకరగిరి మాన్యాలు పట్టిస్తాం
- 2028 ఎన్నికల్లో బీసీలం రాజకీయ సునామీ సృష్టిస్తాం
- జాజుల శ్రీనివాస్ గౌడ్

బీసీలలో రోజు రోజుకు రాజకీయ చైతన్యం పెరుగుతుంది

- బీసీలను రాజకీయంగా విస్మరించిన పార్టీలు అధికారంలోకి రారు
- బీసీ కులగణన కోసం దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాలి
- వి హనుమంతరావు
- బీసీలు రోడెక్కి కొట్లాడితే ప్రభుత్వాలు దిగి వస్తాయి, పార్టీలు భయపడతాయి
- బీసీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- బీసీలు రాజకీయాలను శాసించే రోజులు ఎంతో దూరంలో లేవు
- మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి
- బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఈడిగ శ్రీనివాస్



పరిపాలించడం ఏ ఒక్కరు సొత్తు కాదని, ఓటు అనే ఆయుధంతో బీసీలు ఒక్కటే జట్టు కడితే వచ్చే ఎన్నికల్లో బీసీలే పాలకుల వుతారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు నేడు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లోని దొడ్డి కొమరయ్య హాల్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి హనుమంతరావు, టిఆర్ఎస్ శాసనమండలి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ముందుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు అసెంబ్లీ పార్లమెంటులో నామమాత్రపు రాజకీయం లేకపోవడం చాలా దుర్మార్గమన్నారు బీసీల ఓట్లతో గద్దెనెక్కిన అగ్రకులాల పార్టీలు పాలకులు బీసీలను విస్మరిస్తున్నాయని, అసెంబ్లీ సీట్లు ఇవ్వకుండా, బీసీ కులగన చేయకుండా బీసీలకు జనాభా దామాశి ప్రకారం రిజర్వేషన్ కల్పించకుండా తీరని అన్యాయం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు నేటి యువకులే రేపటి పాలకులుగా కావాలని అందుకోసం ఇప్పటినుండి ఓటు యుద్ధం మొదలు పెట్టాలని బీసీలకు అన్యాయం చేసింది రాజకీయ పార్టీలకు శంకరగిరి మాన్యాలు తప్పవని ఆయన తీవ్రంగా హెచ్చరించారు
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు మాట్లాడుతూ రోజురోజుకు బీసీలలో చైతన్యం పెరిగిందని ఈ చైతన్యం పాత రోజుల్లో ఉంటే ఇప్పటికే బీసీలకు రాజ్యాధికారం చేతికి ఉండేదన్నారు
బీసీల రాజకీయ చైతన్యాన్ని విస్మరించిన రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి వీలులేదని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా కల్పించిన రాజకీయ పార్టీలను బీసీలు విశ్వసించాలని ఆయన కోరారు బీసీ కులగనణ కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాలని విహెచ్ పిలుపునిచ్చారు
మాజీ స్పీకర్ ప్రస్తుత టిఆర్ఎస్ శాసనసభ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ బీసీలను అన్ని రాజకీయ పార్టీలు విస్మరిస్తున్నాయని బీసీల చైతన్యాన్ని తక్కువగా చూస్తున్నాయని అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలు రాజకీయ పార్టీల వ్యాప్తంగా ఒక్కటే రోడ్డెక్కాలని ఆయన పిలుపునిచ్చారు తెలుగు రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రిగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బిసిలకు రాజకీయ అధికారం వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, బీసీలు రాజకీయాలలో యాచించకుండా శాసించే విధంగా కలిసికట్టుగా ఎదగాలని సిరికొండ సూచించారు

బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్

విద్యార్థి దశ నుండి దశాబ్దానర కాలంగా బీసీ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేస్తూ అంచలంచలుగా బీసీ ఉద్యమంలో అనేక బాధ్యతలు నెరవేర్చిన రంగారెడ్డి జిల్లా తాండూరు పట్టణశీ రెడ్డి గణపురం గ్రామానికి చెందిన ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ను బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమించారు , బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులుగా పని చేస్తున్న శ్రీనివాస్ గౌడ్ ను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించాలని రాష్ట్ర నలుమూలనని హాజరైన జిల్లా అధ్యక్షులు సూచించడంతో జాజుల శ్రీనివాస్ గౌడ్, ఈడిగా శ్రీనివాస్ ను రాష్ట్ర అధ్యక్షులుగా ప్రకటించారు
ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఈడిగ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ ఉద్యమంలో రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పజెప్పిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాష్ట్ర అధ్యక్ష పదవి అలంకారం కాకుండ బాధ్యతను మరింత పెంచిందని, తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి బీసీ యువజన సంఘం నిర్మాణ పరంగా బలోపేతం చేస్తూ బీసీల రాజకీయ అధికారి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ,కుందారం గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్ ముది రాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, రావులకోల్ నరేష్ ప్రజాపతి, గొడుగు మహేష్ యాదవ్, పిట్ల శ్రీధర్, ఉప్పరి శేఖర్ సగర, కాటేపల్లి వీరస్వామి, కౌల జగన్నాథం, చంద్రశేఖర్ గౌడ్, డా! రామాదేవి, పానుగంటి విజయ్, జజుల లింగం గౌడ్, గూడూరు భాస్కర్ మేరు, కొప్పుల చందు గౌడ్, బూడిద మల్లికార్జున్ యాదవ్, తారకేశ్వరి, సంధ్యారాణి, గోద వరుణ్ కుమార్ గౌడ్, గౌతమి, స్వర్ణ గౌడ్, ఇంద్రం రజక, గజ్జెల సత్యరాజ్ గౌడ్, లక్ష్మణ్, సిద్ధాంతం శ్యామల, గుంటి మహేష్, దేవిక, శ్రావణి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు..

(కనకాల శ్యాం కుర్మ)
జాతీయ అధ్యక్షులు
బిసి యువజన సంఘం

దొడ్ల కొత్తూరు యాక్సిడెంట్ లో గాయపడిన వారిని



- పరామర్శించిన కొండాయి సర్పంచ్ ఆలం మానస

ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు : శనివారం ఉదయం దొడ్ల కొత్తూరు మూల మలుపు వద్ద హప్పి ఆటోకు క్యాంపర్ డీ కొనగా ఐదుగురికి గాయాలైనవి వారిని వెంటనే అక్కడున్న గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ ఆస్పటల్ తరలించారు
గాయపడిన
1. కాక కవిత,
2. దబ్బకట్ల మౌనిక,
3. ఆలం జగపతి,
4. తిప్పనబోయిన సుమతి,5. కృష్ణ కుమారి
6. కోరం భిక్షపతి
గాయాలు కాగా వారిని సర్పంచ్ అలాగే జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యపై వైద్యులతో మాట్లాడి తీసుకున్నారు ఎలాంటి సమస్య లేదని తెలపడంతో క్షేత్రగాతులకు అన్ని విధాల సహాయాలు చేసి ఇంటికి తరలించారు

గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్

ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన అవసరం!

- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు, ఓటర్ల బాధ్యతలు తెలుసుకోవాలి
- వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించిన అధికారులు





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06:విద్యార్థులు చిన్ననాటి నుంచే భారతదేశ ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సత్తుపల్లి తహసీల్దార్ రవికుమార్, ఎంఈఓ రాజేశ్వరరావు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ల ఆధ్వర్యంలో శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటర్ల బాధ్యతలు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ఈవీఎం, వీవీప్యాట్, పోలింగ్ కేంద్రాల నిర్వహణ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 50 మార్కులకు వ్యాసరచన, మరో 50 మార్కులకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులను మండల స్థాయి పోటీలకు, అక్కడ ఎంపికైన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయ యాజమాన్య ప్రతినిధులు పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుల్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06వెంకటాపురం:శుక్రవారం వెంకటాపూర్ మండలం నారాయణగిరిపల్లెలో ఐటీడీఏ ఏటూరునాగారం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎస్టీఎస్డీఎఫ్ నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

వన్డేల్లో గిల్ నంబర్ వన్.. టాప్-10లోకి విరాట్ కోహ్లీ ఎంట్రీ



2026లో వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా టాప్-10లోకి చేరాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోహ్లీ 74 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ప్రదర్శనతో ఈ ఏడాది వన్డేల్లో అతడి పరుగుల సంఖ్య 626కు చేరింది. గిల్, కోహ్లీ మాత్రమే ఈ జాబితాలో చోటు దక్కించుకున్న భారత ఆటగాళ్లుగా నిలిచారు.68 పరుగులు చేస్తే గిల్ ఖాతాలో 1000 రన్స్‌శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది వన్డేల్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో 37 పరుగులు చేసిన అతడి మొత్తం స్కోరు 932కు చేరింది. 12 ఇన్నింగ్స్‌లో 103.55 సగటుతో పరుగులు సాధించాడు. అతడి స్ట్రైక్ రేట్ 115కు పైగా ఉంది. ఇప్పటివరకు మూడు సెంచరీలు, ఐదు అర్ధ సెంచరీలు సాధించాడు. ఇందులో ఒక డబుల్ సెంచరీ కూడా ఉంది. మరో 68 పరుగులు చేస్తే 2026లో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయిని అందుకుంటాడు.గిల్‌కు తర్వాత ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ రెండో స్థానంలో ఉన్నాడు. అతడు 13 ఇన్నింగ్స్‌లో 737 పరుగులు చేశాడు. గిల్ కంటే డకెట్ ఒక ఇన్నింగ్స్ ఎక్కువగా ఆడినా, పరుగుల్లో మాత్రం 195 వెనుకబడి ఉన్నాడు. శ్రీలంక ఆటగాడు పవన్ రత్నాయకే 692 పరుగులతో మూడో స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ 680 పరుగులతో నాలుగో స్థానంలో ఉన్నాడు. గిల్ నిలకడగా పరుగులు సాధిస్తుండటంతో ఈ ఏడాది అగ్రస్థానాన్ని అందుకోవడం ఇతర బ్యాటర్లకు సవాలుగా మారింది.2026లో అత్యధిక వన్డే పరుగులు చేసిన టాప్-10 బ్యాటర్లువిరాట్ కోహ్లీ 10 మ్యాచ్‌ల్లో 626 పరుగులు చేసి ఈ జాబితాలో పదో స్థానంలో ఉన్నాడని అందించిన గణాంకాలు చెబుతున్నాయి. అతడి సగటు 69.55గా ఉంది. మరోవైపు జో రూట్ 680 పరుగులతో కోహ్లీ కంటే ముందున్నాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో కోహ్లీ మరిన్ని పరుగులు సాధిస్తే తన స్థానాన్ని మెరుగుపరుచుకునే అవకాశం ఉంది. ఈ ఏడాది అత్యధిక పరుగులు చేసిన టాప్-10 బ్యాటర్ల జాబితా ఇలా ఉంది.

రూ.18 వేల జీతంతో కెరీర్ ప్రారంభం..



ఒకప్పుడు నెలకు రూ.18,000 జీతంతో తన కెరీర్‌ను ప్రారంభించిన 26 ఏళ్ల అర్జున్ పర్మార్.. ఇప్పుడు సంవత్సరానికి సుమారు రూ.50 లక్షలు సంపాదిస్తున్నాడు. కేవలం మూడేళ్లలోనే అతని ఆర్థిక ఆస్తులు దాదాపు రూ.65 నుండి రూ.75 లక్షలకు పెరిగాయి. ఈ సమయంలో అతను తన ఆదాయాన్ని పెంచుకోవడమే కాకుండా, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, అత్యవసర నిధులు, కుటుంబ బాధ్యతలను సమతుల్యం చేసుకోవడం కూడా నేర్చుకున్నాడు.అయితే అర్జున్ ప్రయాణం కేవలం మంచి ఉద్యోగం, పెరుగుతున్న జీతం కథ మాత్రమే కాదు. ఈ కాలంలో అతను ఉద్యోగం కోల్పోయే షాక్‌ను కూడా ఎదుర్కొన్నాడు. మే 2026లో కంపెనీ ఉద్యోగల తొలగింపు సమయంలో అతను తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. అయితే సుమారు రూ.6 లక్షల అత్యవసర పొదుపు ఆ కష్టకాలంలో అతనికి సహాయపడింది. ఆ తర్వాత, సెప్టెంబర్ 2026లో అతను సుమారు రూ.50 లక్షల వార్షిక జుజతో కొత్త ఉద్యోగంలో చేరాడు.
బాగా సంపాదించడంతో పాటు, డబ్బు ఆదా చేయడం, తెలివిగా పెట్టుబడి పెట్టడం కష్టకాలానికి సిద్ధంగా ఉండటం ప్రాముఖ్యతను అర్జున్ లైఫ్‌స్టైల్ వివరిస్తుంది. అతని ప్రయాణం, యువ ఉద్యోగ నిపుణులకు డబ్బుకు సంబంధించిన ఏడు ముఖ్యమైన పాఠాలను అందిస్తుంది.1. మీ మొదటి జీతం మీ భవిష్యత్తును నిర్ణయించనివ్వకండి:
ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, అర్జున్ పర్మార్ మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిన్‌లో ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. అతని తండ్రి ఒక చిన్న ఎలక్ట్రికల్ వస్తువుల వ్యాపారాన్ని నడుపుతున్నారు. 2023లో తన చదువు పూర్తి చేసిన తర్వాత అతను టెక్ మహీంద్రాలో సాఫ్ట్‌వేర్ ట్రైనీ, డెవలపర్‌గా ఉద్యోగం సంపాదించాడు. అతని వార్షిక ప్యాకేజీ సుమారుగా రూ.2.2 లక్షలు కాగా, అతను నెలకు సుమారు రూ.18,000 జీతం సంపాదించాడు. తన కళాశాల స్నేహితులలో కొందరు అతని కంటే ఎక్కువ సంపాదిస్తున్నప్పటికీ, అతను తన మొదటి జీతం తన భవిష్యత్తును నిర్ణయించేలా అనుమతించలేదు. అతను ప్రతి నెలా తన తల్లిదండ్రులకు సుమారు 5,000 నుండి 7,000 రూపాయలు పంపేవాడు. అంతేకాకుండా, 2023 చివరిలో అతను ఒక ఇండెక్స్ ఫండ్‌లో 5,000 రూపాయలతో తన మొదటి మ్యూచువల్ ఫండ్ SIPని ప్రారంభించాడు.2. ఖర్చులను తగ్గించుకుంటూ ఆదాయాన్ని పెంచుకోవడంపై దృష్టి పెట్టండి:
అర్జున్‌కు అక్టోబర్ 2024లో మొదటి పెద్ద జీతం పెంపు లభించింది. టెక్ మహీంద్రాలో సుమారు 15 నెలలు పనిచేసిన తర్వాత, అతను యాక్సెంచర్‌లో చేరాడు. అక్కడ అతని వార్షిక జీతం సుమారు రూ.12 లక్షలకు (సుమారు $1.2 మిలియన్లు) పెరిగింది. అతని నెలసరి స్థూల జీతం సుమారు రూ.1 లక్షకు (సుమారు $100,000) చేరుకుంది.
ఈ సమయంలో అతను ఉజ్జయిన్ నుండి బెంగళూరుకు మారాడు. అక్కడ జీవన వ్యయాలు ఎక్కువగా ఉండేవి. అయినప్పటికీ, అతను మొదట్లో ఖరీదైన జీవనశైలికి దూరంగా ఉన్నాడు. అతను తన సహోద్యోగులతో కలిసి ఒక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తూ, తన నెలవారీ ఖర్చులను రూ.45,000 లోపు ఉంచుకున్నాడు.

ఐపీఎల్‌లో రూ.40 కోట్ల బ్లాక్‌మెయిల్ కలకలం.. ఆటగాళ్ల డిమాండ్లతో యజమానులకు టెన్షన్



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ఇంకా సమయం ఉండగానే ఆటగాళ్ల ధరలపై ఆసక్తికర చర్చ మొదలైంది. వచ్చే ఏడాది జరగనున్న మెగా వేలానికి ముందు కొందరు స్టార్ ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు క్రిక్‌బజ్ నివేదిక వెల్లడించింది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నలుగురు ఆటగాళ్ల మార్పిడి పూర్తయింది. రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్ జట్ల మార్పు కూడా అధికారికంగా జరిగింది. హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై మాత్రం ఇంకా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.
రిటెన్షన్ కోసం రూ.40 కోట్లు
క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. కొందరు అగ్రశ్రేణి ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు సమాచారం. వేలంలోకి వస్తే భారీ ధర పలికే అవకాశం ఉందని భావిస్తున్న ఆటగాళ్లు ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ డిమాండ్ చేసిన ఆటగాళ్ల పేర్లను నివేదిక వెల్లడించలేదు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక ఆటగాడి కోసం వేలంలో చెల్లించిన అత్యధిక ధర రూ.27 కోట్లు. 2025 వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఈ మొత్తానికి కొనుగోలు చేసింది. ఇప్పుడు రూ.40 కోట్ల రిటెన్షన్ డిమాండ్ నిజమైతే ఐపీఎల్‌లో ఆటగాళ్ల ధరల చర్చ మరింత వేడెక్కనుంది.
50 కోట్లకు పెరిగే అవకాశం
ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక్కో జట్టుకు ఆటగాళ్ల కొనుగోలు కోసం రూ.120 కోట్ల పర్స్ అందుబాటులో ఉంది. వచ్చే ఏడాది జరిగే మెగా వేలానికి ఈ మొత్తాన్ని సుమారు రూ.150 కోట్లకు పెంచే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. 2027 వేలం ప్రస్తుత వేలం చక్రంలో చివరి మినీ వేలం కానుంది. ఇందులో చాలా జట్లకు ఐదు నుంచి ఆరు ఖాళీలు మాత్రమే ఉండే అవకాశం ఉంది. అయితే 2028 సీజన్‌కు ముందు జరిగే మెగా వేలంలో జట్లు తమ ఆటగాళ్ల బృందాన్ని కొత్తగా నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ మెగా వేలం 2027 డిసెంబర్‌లో జరిగే అవకాశం ఉందని కథనంలో పేర్కొన్నారు.
నవంబర్ 17 వరకు రిటెన్షన్ జాబితా గడువు
ఐపీఎల్ 2027 మినీ వేలానికి సంబంధించి ఆటగాళ్లను కొనసాగించే, విడుదల చేసే జాబితాలను సమర్పించేందుకు బీసీసీఐ గడువును రెండు రోజులు పొడిగించింది. తొలుత నవంబర్ 15గా నిర్ణయించిన చివరి తేదీని నవంబర్ 17కు మార్చింది. ఇక ఆటగాళ్ల వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది.

: గ్లోబల్ మార్కెట్లలో భారీ పతనం.. కొవిడ్ తర్వాత నాస్‌డాక్‌కు అతిపెద్ద షాక్!



గ్లోబల్ మార్కెట్లను అమ్మకాల సునామీ ముంచెత్తింది. కొవిడ్ కాలం తర్వాత అమెరికా నాస్‌డాక్ సూచీ అత్యంత తీవ్రమైన పతనాన్ని నమోదు చేసింది. అమెరికా మార్కెట్లు కరెక్షన్ జోన్‌లోకి ప్రవేశించగా, ఆసియా మార్కెట్లలోనూ అమ్మకాల తీవ్రత కనిపించింది. దక్షిణ కొరియాకు చెందిన కోస్పీ సూచీ లోయర్ సర్క్యూట్‌ను తాకింది. మరోవైపు జపాన్, తైవాన్ స్టాక్ ఎక్స్ఛేంజీలు బేర్ మార్కెట్ పరిధిలోకి వెళ్లాయి. ముఖ్యంగా టెలికాం, సెమీకండక్టర్, చిప్ తయారీ రంగాల షేర్లలో భారీ అమ్మకాలు నమోదయ్యాయి.ఇక ప్రపంచవ్యాప్తంగా మాంద్యం భయాలు పెరుగుతుండటంతో ఇన్వెస్టర్లు రిస్క్‌తో కూడిన ఈక్విటీ పెట్టుబడుల నుంచి వెనక్కి తగ్గుతున్నారు. తమ పెట్టుబడులకు భద్రత కల్పించుకునే క్రమంలో యూఎస్ డెట్ సాధనాలు, జపనీస్ యెన్, స్విస్ ఫ్రాంక్ వంటి సురక్షిత పెట్టుబడి మార్గాల వైపు మొగ్గు చూపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు కూడా వారాంతంలో తీవ్ర క్షీణతను సూచించాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడి కొనసాగుతున్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు కొనుగోళ్లను కొనసాగించడం ఆసక్తికరంగా మారింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లుగా విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్లలో నికర కొనుగోళ్లు జరుపుతున్నారు. 2021 ఫిబ్రవరి తర్వాత అత్యధిక స్థాయిలో క్యాష్ మార్కెట్‌లో కొనుగోళ్లు చేపట్టిన విదేశీ ఇన్వెస్టర్లుగా నిలిచారు. అయితే, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల వైఖరిలో మాత్రం మార్పు కనిపించింది. 2009 తర్వాత అతిపెద్ద స్థాయిలో విక్రయాలు నమోదు కావడం దేశీయ మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు నిఫ్టీ సాంకేతిక సూచిక అయిన రిలేటివ్ స్ట్రెంత్ ఇండెక్స్ 75 పాయింట్లకు చేరింది. ఇది గత రెండేళ్లలో నమోదైన అత్యధిక స్థాయి. మార్కెట్‌లో కొనుగోళ్ల జోరు అధికంగా ఉన్నట్లు ఈ స్థాయి సూచిస్తోంది. అయితే ఆర్ఎస్ఐ అధిక స్థాయికి చేరుకోవడంతో సమీప కాలంలో మార్కెట్‌లో కొంత విరామం లేదా స్వల్ప కరెక్షన్ వచ్చే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.
మొత్తంగా ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొంది. అంతర్జాతీయ పరిణామాలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు, మార్కెట్ సాంకేతిక సూచికలు రానున్న సెషన్లలో కీలకంగా మారనున్నాయి.

భారత్, న్యూజిలాండ్ రెండో వన్డేపై వరుణుడి పంజా.. మ్యాచ్ రద్దు ?



భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకిగా మారనున్నాడు. తొలి వన్డేలో వర్షం కారణంగా డీఎల్ఎస్ పద్ధతిలో విజయం సాధించిన టీమిండియాకు ఇప్పుడు మరోసారి అదే సమస్య ఎదురయ్యేలా కనిపిస్తోంది. నవంబర్ 7న వెల్లింగ్టన్‌లోని హెచ్ఎస్ఆర్ఐ స్టేడియంలో రెండో వన్డే జరగనుంది. అయితే అక్కడి వాతావరణ పరిస్థితులు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మ్యాచ్ పూర్తిగా జరగకపోవచ్చని వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి.వంబర్ 7న వెల్లింగ్టన్‌లో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అదే సమయంలో వర్షం పడే సూచనలు ఉండటం టీమిండియాకు ఇబ్బందిగా మారింది. కొన్ని వాతావరణ అంచనాల ప్రకారం రోజంతా వర్షం కురిసే అవకాశం 60 నుంచి 75 శాతం వరకు ఉంది. శుక్రవారం కూడా వర్షం కారణంగా ఇరు జట్ల ప్రాక్టీస్ షెడ్యూళ్లు మారాయి. న్యూజిలాండ్ జట్టు ఇండోర్‌లో ప్రాక్టీస్ చేయగా, భారత జట్టు శిక్షణను రద్దు చేసుకుని హోటల్‌కే పరిమితమైంది.
గంటల వారీగా వర్షం అంచనాలు ఇవే
మధ్యాహ్నం 3 గంటలకు వర్షం పడే అవకాశం 55 శాతంగా ఉండగా, 4 గంటలకు ఇది 60 శాతానికి పెరగనుంది. సాయంత్రం 5 గంటలకు 20 శాతం, 6 గంటలకు 15 శాతం, 7 గంటలకు 20 శాతంగా వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఈ సమయంలో మ్యాచ్ కొనసాగేందుకు కొంత అవకాశం కనిపిస్తోంది. అయితే రాత్రి 8 గంటలకు వర్షం ముప్పు మళ్లీ 43 శాతానికి చేరనుంది. రాత్రి 9 గంటలకు 47 శాతం, 10 గంటలకు 51 శాతం, 11 గంటలకు 40 శాతం వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు అంచనా. దీంతో మ్యాచ్‌కు పలుమార్లు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది.కోహ్లీ ఇన్నింగ్స్‌తో భారత్ విజయం
ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో భారత్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో వర్షం రావడంతో డీఎల్ఎస్ పద్ధతిలో లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా మార్చారు. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 51 బంతుల్లో 74 పరుగులతో అద్భుతంగా ఆడాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 37 పరుగులు చేశాడు. దీంతో భారత్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.
మ్యాచ్ రద్దయితే సిరీస్ పరిస్థితి ఏంటి?
రెండో వన్డే పూర్తిగా వర్షం కారణంగా రద్దయితే ఇరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది. అప్పుడు భారత్ సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని కొనసాగిస్తుంది. అయితే వర్షం మధ్యలో తగ్గి మ్యాచ్ నిర్వహించేందుకు అవకాశం వస్తే ఓవర్లను కుదించి డీఎల్ఎస్ పద్ధతిలో ఫలితాన్ని నిర్ణయించే వీలుంటుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ నవంబర్ 7న ఉదయం 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. టాస్ ఉదయం 7 గంటలకు జరగనుంది.

రైల్వే టికెట్ల ధరలు తగ్గింపు.. ఏకంగా రూ.75 డౌన్.. ప్రయాణికులకు భారీ గుడ్ న్యూస్..



ప్రయాణికులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ తెలిపింది. కొన్ని రైళ్లల్లో టికెట్ ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించింది. 2027 జనవరి 1 నుంచి ఈ తగ్గింపు అమల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. క్లాస్‌ను బట్టి ఒక్కో టికెట్‌పై రూ.15 నుంచి రూ.75 వరకు తగ్గవచ్చు. దేశవ్యాప్తంగా ఏకంగా 40కిపైగా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. వేగం అందుకోనందున జనవరి 1 నుంచి ఈ రైళ్లకు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ హోదా తప్పించి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు టికెట్ ధరలు వేర్వేరుగా ఉంటాయి. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని టికెట్ ధరలే వీటికి వర్తించనున్నాయి. దాదాపు 47 రైళ్లల్లో టికెట్ ఛార్జీలు తగ్గనున్నాయి.గంటకు 55 కిలోమీటరల్ వేగం అందుకోవడంలో వైఫల్యం చెందినందుకు దేశంలోని 47 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జనవరి 1 నుంచి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగానే పరిగణించనున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. సూపర్ ఫాస్ట్ హోదాను తొలగించి సాధారణ ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడపనుంది. దీంతో వీటిల్లో టికెట్ల ధరలు తగ్గుతుండటం సామాన్య ప్రయాణికులకు ఊరటగా చెప్పవచ్చు. అలాగే ఈ రైళ్ల నెంబర్లు, సర్ ఛార్జ్ మారనుండగా.. టైమ్ షెడ్యూల్ ఎప్పటిలాగే ఉంటుంది. రైల్వే నిబంధనల ప్రకారం సూపర్ ఫాస్ట్ ట్రైన్ రెండు దిశల్లోనూ కనీసం గంటకు 55 కిలోమీటర్ల వేగంతో వెళ్లాల్సి ఉంటుంది. రైల్వేశాఖ పరిశీలనలో ఈ రైళ్లు వేగాన్ని అందుకోలేకపోయినట్లు తేలింది. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్‌లుగా వాటిని మార్చనున్నారు. సెంట్రల్ రైల్వే పరిధిలో జూమీ-పూణే ప్రగతి, గూ-అయోధ్య కంటోన్మెంట్ తులసితో సహా 18 సర్వీసులు ఉన్నాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో సప్త క్రాంతితో సహా 20 సర్వీసులు ఉన్నాయి. తానక్‌పూర్-ధిల్లీ, డెహ్రాడూన్-కాథ్‌గోడమ్‌తో సహా మరో ఎనిమిది ఉత్తరాఖండ్ మార్గాలు ఉండగా.. గోవా ఎక్స్‌ప్రెస్ కూడా జాబితాలో ఉంది.
చార్జీలు ఎంత తగ్గుతాయంటే..?
ఈ రైళ్లల్లో జనవరి 1 నుంచి సెకండ్ క్లాస్ టికెట్ల ధర రూ.15, స్లీపర్ క్లాస్ చార్జీ రూ.30, ఏసీ చైర్ కార్, థర్డ్ టైర్, సెకండ్ టైర్ టికెట్ ధర రూ.45, ఏసీ ఫస్ట్ క్లాస్ టికెట్ల ధర రూ.75



ఆ పాట కోసం చాలా కష్టపడా

తెలుగు సినిమా పరిశ్రమలో "సీత" వంటి బలమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి అంజలి, 2016లో విడుదలైన అల్లు అర్జున్ చిత్రం "సరైనోడు"లోని ఐటెం సాంగ్‌లో కనిపించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. తనను ఆ క్యారెక్టర్‌లో చూసిన వారు "అంజలినేనా?" అని కళ్లు నలుముకుని చూశారని ఆమె తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఈ ఐటెం సాంగ్‌ను ఒప్పుకోవడానికి గల కారణాలను, షూటింగ్ అనుభవాలను, అల్లు అర్జున్‌తో కలిసి పనిచేసిన తీరును అంజలి ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.సాధారణంగా నటిగా ఒక ఇమేజ్ ఉన్నప్పుడు ఐటెం సాంగ్స్ చేయడానికి చాలా ఆలోచిస్తారు. అయితే అంజలి ఈ పాటను ఒప్పుకోవడానికి వెనుక పెద్దగా ప్రణాళికలేమీ లేవని స్పష్టం చేశారు. "నాకు సడన్‌గా నచ్చింది చేయాలనిపించింది. పాట చాలా బాగా నచ్చింది. సరదాగా ఉంటుంది కదా, ఒకసారి ప్రయత్నిద్దాం అనిపించింది" అని ఆమె వెల్లడించారు. అదృష్టవశాత్తు ఆ పాట పెద్ద హిట్ అవ్వడంతో ఆమె నిర్ణయం సరైనదని రుజువైంది.సాధారణంగా నటిగా ఒక ఇమేజ్ ఉన్నప్పుడు ఐటెం సాంగ్స్ చేయడానికి చాలా ఆలోచిస్తారు. అయితే అంజలి ఈ పాటను ఒప్పుకోవడానికి వెనుక పెద్దగా ప్రణాళికలేమీ లేవని స్పష్టం చేశారు. "నాకు సడన్‌గా నచ్చింది చేయాలనిపించింది. పాట చాలా బాగా నచ్చింది. సరదాగా ఉంటుంది కదా, ఒకసారి ప్రయత్నిద్దాం అనిపించింది" అని ఆమె వెల్లడించారు. అదృష్టవశాత్తు ఆ పాట పెద్ద హిట్ అవ్వడంతో ఆమె నిర్ణయం సరైనదని రుజువైంది.ఈ పాట కోసం అంజలి ఎంత కష్టపడ్డారో ఆమె మాటల్లోనే తెలిసింది. "ఆ సాంగ్‌కి నేను యాక్చువల్‌గా చాలా హార్డ్‌వర్క్ చేశాను. ఎందుకంటే, అప్పుడు నాకు ఆ సాంగ్, బాలకృష్ణ గారితో చేసిన డిక్టేటర్ ఇంటర్వెల్ బ్లాక్ కలిపి సైమల్టేనియస్‌గా జరుగుతూ ఉండేది" అని తెలిపారు. రాత్రిపూట "సరైనోడు" పాట షూటింగ్‌లో పాల్గొని, మరుసటి రోజు ఉదయం "డిక్టేటర్" టాకీ పోర్షన్ షూట్‌కు వెళ్లడం, తిరిగి వచ్చి రాత్రి "సరైనోడు" సాంగ్ షూట్ చేయడం ఇలాగే చేశామని ఆమె గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో దర్శకుడు బోయపాటి శ్రీను తన అలసటను గమనించి, "చాలా టైర్డ్‌గా ఉన్నారు, వెళ్లి ఒక గంట విశ్రాంతి తీసుకోండి" అని చెప్పడం తనకు ఇప్పటికీ బాగా గుర్తుందని అంజలి పేర్కొన్నారు.

ఈ పాట కోసం అంజలి ఎంత కష్టపడ్డారో ఆమె మాటల్లోనే తెలిసింది. "ఆ సాంగ్‌కి నేను యాక్చువల్‌గా చాలా హార్డ్‌వర్క్ చేశాను. ఎందుకంటే, అప్పుడు నాకు ఆ సాంగ్, బాలకృష్ణ గారితో చేసిన డిక్టేటర్ ఇంటర్వెల్ బ్లాక్ కలిపి సైమల్టేనియస్‌గా జరుగుతూ ఉండేది" అని తెలిపారు. రాత్రిపూట "సరైనోడు" పాట షూటింగ్‌లో పాల్గొని, మరుసటి



అంతర్జాతీయ వేదికపై విజయ్ సేతుపతి

తమిళ చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ సేతుపతి మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకోబోతున్నారు. కేవలం దక్షిణాది సినిమాలకే పరిమితం కాకుండా, తన నటనతో దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న ఈ నటుడు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినీ ప్రతిభకు ప్రతినిధిగా నిలవబోతున్నారు. 54వ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేడుకలో అవార్డు ప్రెజెంటర్‌గా వ్యవహరించే అవకాశం దక్కించుకున్నారు. ఈ వార్తతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. నవంబర్ 23, 2026న న్యూయార్క్‌లో 54వ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేడుక జరగనుంది. ఈ వేడుకలో అవార్డులు అందించే ప్రెజెంటర్లలో విజయ్ సేతుపతి కూడా ఒకరిగా ఉండనున్నారు. అంతే కాదు ఈ ఘనత సాధించిన తొలి భారతీయ నటుడిగా విజయ్ సేతుపతి చరిత్ర సృష్టించబోతున్నారు.గతంలో ప్రియాంక చోప్రా 2016లో జరిగిన 68వ ప్రైమ్‌టైమ్ ఎమ్మీ అవార్డుల వేడుకలో హాలీవుడ్ నటుడు టామ్ హిడిల్‌స్టన్‌తో కలిసి అవార్డును అందించారు. అయితే ఇంటర్నేషనల్ ఎమ్మీ వేడుకలో ప్రెజెంటర్‌గా వ్యవహరించడం విజయ్‌కు ప్రత్యేకమైన గుర్తింపుగా నిలవనుంది. ఈ అంతర్జాతీయ వేదికపై భారతీయ ప్రతిభకు మరిన్ని అవకాశాలు కల్పించడంలో నిర్మాత, ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ బోర్డు సభ్యురాలు కవితా గుప్తా కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో హాస్యనటుడు వీర్ దాస్‌ను ఇంటర్నేషనల్ ఎమ్మీ వేడుకకు హోస్ట్‌గా తీసుకురావడంలోనూ ఆమె పాత్ర ఉంది.ఇక విజయ్ సేతుపతి సినిమాల విషయానికొస్తే ఇటీవల బత్తా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. 1986 నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో ఆయన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించారు. అలాగే విజయ్ సేతుపతి చేతిలో పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. ముఖ్యంగా దర్శకుడు



రామాయణంలో మరో సర్‌ప్రైజ్..! కీలక పాత్రలో కనిపించిన టాలీవుడ్ విలన్.. ఎవరో గుర్తుపట్టారా.?

టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ప్రస్తుతం ఎక్కడ చూసినా రామాయణ సినిమా గురించే చర్చ జరుగుతోంది. భారీ బడ్జెట్‌తో, అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ పౌరాణిక చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా సినిమాలోని స్టార్ కాస్టింగ్, పాత్రల చిత్రీకరణ, విజువల్ ఎఫెక్ట్స్ గురించి సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా చివర్లో ఇచ్చిన ఓ సర్‌ప్రైజ్ తెలుగు ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న రామాయణ సినిమాపై మొదటి నుంచే భారీ హైప్ క్రియేట్ అయింది. భారీ బడ్జెట్, అద్భుతమైన విజువల్స్‌తో ఈ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, ప్రమోషనల్ కంటెంట్ ఆయన పాత్రపై అంచనాలను పెంచాయి.సీతమ్మ పాత్రలో సాయిపల్లవి కనిపిస్తుండగా, రావణాసురుడిగా కన్నడ స్టార్ హీరో యశ్ నటిస్తున్నారు. వీరిద్దరి పాత్రలపై కూడా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. బాలీవుడ్ సీనియర్ హీరో సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రను పోషిస్తున్నారు. అయితే సినిమా ప్రమోషన్లలో ఆయన లుక్‌ను పూర్తిగా రివీల్ చేయకపోవడంతో హనుమంతుడిగా సన్నీ ఎలా కనిపించబోతున్నారనే ఆసక్తి మరింత పెరిగింది. మొదటి భాగం చివర్లో హనుమంతుడి పాత్రను పరిచయం చేస్తూ హనుమాన్ చాలీసాను వినిపించడం ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోంది. రెండో భాగంపై ఆసక్తి పెంచేలా ఈ సన్నివేశాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. హనుమంతుడిగా సన్నీ డియోల్ ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఆయన పూర్తి రూపాన్ని చూపించకపోవడం అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. రెండో భాగంలో ఆయన పాత్రకు మరింత ప్రాధాన్యం ఉండనుందని ప్రేక్షకులు భావిస్తున్నారు. ఇక సినిమా ఎండ్ టైటిల్స్‌లో రావణాసురుడి కుమారుడు ఇంద్రజిత్ అలియాస్ మేఘనాథుడి పాత్రను పరిచయం చేయడం మరో ఆసక్తికరమైన అంశం. ఈ పాత్రలో బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కనిపించడం తెలుగు ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా మారింది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాతో రాఘవ్

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్



ప్రజాబలం

డిజిటల్ పాలన దిశగా మరో అడుగు





- ఫైళ్ల జాప్యానికి చెక్.. ఆన్‌లైన్ విధానాలకు శ్రీకారం
- డిజిటల్ సేవలపై అధికారులకు ప్రత్యేక శిక్షణ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబరు 6: ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల జాప్యానికి స్వస్తి పలికి, పాలనలో పారదర్శకత పెంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యమిస్తోంది. ఇందులో భాగంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఈ-హెచ్‌ఆర్ఎంఎస్, ఈ-శాంక్షన్స్, వామిస్ మాడ్యూల్స్‌పై శుక్రవారం సుమారు 350 మంది అధికారులు, డీడీఓలకు శిక్షణ నిర్వహించారు. జిల్లా ఖజానా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పీఏఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉద్యోగుల సర్వీసు వివరాలు, సెలవులు, బదిలీలు, పదోన్నతులు ఇకపై ఈ-హెచ్‌ఆర్ఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించడం, ప్రభుత్వ ఖర్చుల మంజూరులు, బిల్లుల చెల్లింపులను ఈ-శాంక్షన్స్ ద్వారా చేపట్టడం, ప్రభుత్వ అభివృద్ధి పనుల పూర్తి ప్రక్రియను వామిస్ ద్వారా పర్యవేక్షించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ విధానాలతో పాలన మరింత పారదర్శకంగా మారడంతో పాటు సేవలు వేగవంతమవుతాయని వెంకటేశ్వర్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ విధానాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా పీఏఓ శర్మ, ఏటీఓ హైదర్ అలీ, ఎస్టీఓలు సాయికృష్ణ, అలివేలుమంగ, వినాయకరావు, ఖజానా, ఉప ఖజానా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్లోబల్ వాల్యూ క్రియేషన్‌కు కేంద్రంగా హైదరాబాద్

- గ్లోబల్ కంపెనీల కార్యకలాపాల విస్తరణకు సహకారం
- గ్లోబల్ టెక్నాలజీ అభివృద్ధి కేంద్రాలుగా జీసీసీలను తీర్చిదిద్దుతాం
- "పికో టెక్నాలజీ ఇండియా" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు





హైదరాబాద్: గ్లోబల్ వాల్యూ క్రియేషన్‌కు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గ్లోబల్ కంపెనీలు తమ కీలక కార్యకలాపాలు, పరిశోధన, ఉత్పత్తుల అభివృద్ధికి హైదరాబాద్‌ను తమ గమ్యస్థానంగా మార్చుకునేలా అన్ని విధాలా అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు. న్యూయార్క్ కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్థలకు టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సాఫ్ట్‌వేర్, డేటా, అనలిటిక్స్ సేవలు అందించే పికో టెక్నాలజీ ఇండియా కార్యాలయాన్ని హైటెక్ సిటీలో శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఈ ఏడాది ప్రారంభంలో పికో సంస్థ ప్రతినిధులతో హైదరాబాద్‌లో పెట్టుబడులు, సంస్థ విస్తరణపై జరిగిన చర్చలు కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ లో గ్లోబల్ కంపెనీల కార్యకలాపాల విస్తరణకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఏడాది వ్యవధిలో హైదరాబాద్ లో 100 కొత్త జీసీసీలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం సంప్రదాయ సేవలకే పరిమితం చేయకుండా గ్లోబల్ టెక్నాలజీ అభివృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్, అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర రంగాల్లోనూ కీలక పాత్ర పోషించేలా వాటికి మార్గ నిర్దేశం చేస్తున్నామన్నారు. 30కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పికో సంస్థ 350కి పైగా సంస్థలకు సేవలు అందిస్తోందన్నారు. "పికో టెక్నాలజీ హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించడం స్థానిక యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది. పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం" అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో పికో టెక్నాలజీ వ్యవస్థాపకుడు, సీఈఓ జారోడ్ యాస్టర్, సీఐఓ సీతారాం గొర్రె, చీఫ్ పీపుల్ ఆఫీసర్ మాట్ నార్మన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థుల స్టైపెండ్ పెంపు మంత్రి పొన్నం ప్రభాకర్

- సివిల్ సర్వీస్ కోచింగ్ విద్యార్థులకు నెల స్టైపెండ్ ను 5 వేల నుంచి 7 వేల రూపాయలకు , ఫౌండేషన్ కోర్స్ విద్యార్థులకు వెయ్యి నుంచి 1500 కు స్టైపెండ్ పెంపు
- వార్షిక బుక్ ఫండ్ 5 నుంచి 10 వేలకు పెంపు
- మొదటిసారిగా స్టడీ సర్కిల్ పూర్వ విద్యార్థులకు పరీక్ష ద్వారా పునర్ ప్రవేశం- స్టైపెండ్ సౌకర్యం



హైదరాబాద్: తెలంగాణా లోని చదువుకున్న నిరుద్యోగ యువత లో చాలామందికి కేంద్ర ప్రభుత్వంలో గానీ రాష్ట్ర ప్రభుత్వంలో గానీ ఉద్యోగాలు సాధించాలనేది ఒక చిరకాల స్వప్నం. ఆ స్వప్నాన్ని సాధించే దిశగా తెలంగాణ యువత చేస్తున్న ప్రయత్నాలను మరింత ప్రోత్సహించే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 బీసీ స్టడీ సర్కిల్ లలో పోటీ పరీక్షల కు కోచింగ్ ను తీసుకుంటున్న విద్యార్థులకు అందించే స్టైపెండ్ మొత్తాన్ని పెంచామని, ఇది కాంగ్రెస్ నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యం లో నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఆర్థిక చేయూత అని రాష్ట్ర బిసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ఒక ప్రకటనలో తెలియచేసారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12 బీసీ స్టడీ సర్కిల్ లను నిర్వహిస్తున్నామని వీటి ద్వారా ప్రతి ఏటా ఔత్సాహిక యువతీ యువకులకు మెరిట్ ప్రాతిపదికన పోటీ పరీక్షలకు సంబంధించిన ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని అందిస్తున్నామని ఈ స్టడీ సర్కిల్ లలో కోచింగ్ తీసుకుంటున్న యువతీ యువకులకు ప్రభుత్వపరంగా అందజేసే స్టైపెండ్ ను గతంలో ఎన్నడూ లేనివిధంగా పెంచామని, ఇది నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థికపరమైన వెసులుబాటు ని, పోటీ పరీక్షల సన్నద్ధత కు సంబంధించిన పూర్తి సహకారాన్ని అందిస్తుందని కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యువత తమ కలల్ని నిజం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. యూపీఎస్సీ సివిల్స్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ కు ఎంపికైన యువతీయువకుల నెలవారీ స్టైపెండ్ ను ప్రస్తుతం ఉన్న 5 వేల నుంచి 7 వేలకు పెంచామని, బుక్ ఫండ్ పేరిట ప్రతియేటా ఒకసారి ఇస్తున్న మొత్తాన్ని 5 వేల రూపాయల నుంచి 10 వేల రూపాయలకు పెంచామని, ఇక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్ వన్, టు, త్రీ, ఫోర్, బ్యాంకింగ్ సర్వీస్, రైల్వే రిక్రూట్మెంట్, స్టాఫ్ సెలక్షన్ ఉద్యోగాలకు ఉద్దేశించిన ఫౌండేషన్ కోర్సు లో కోచింగ్ తీసుకుంటున్ననిరుద్యోగ యువతీ యువకులకు ఇప్పటివరకూ ఇస్తున్న స్టైపెండ్ నెలకు 1000 రూపాయలను, 1500 రూపాయలకు ఈ నవంబర్ నెల నుంచి పెంచామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే, యుపీఎస్సీ సివిల్ సర్వీసు పరీక్ష లలో విజయానికి నిరంతర అధ్యయనం, కొన్ని సంవత్సరాల నిరంతర సాధన అవసరమని, అందుకే బీసీ స్టడీ సర్కిల్ చరిత్ర లో మొదటిసారిగా గత 2సంవత్సరాలలో బీసీ స్టడీ సర్కిల్ లో సివిల్ సర్వీసుల ఫ్రీ కోచింగ్ తీసుకున్న పూర్వ విద్యార్థులకు మరింత పటిష్టమైన ప్రిపరేషన్ అందించేందుకు తాజా అభ్యర్థులతో సమానమైన స్టైపెండ్ ను ఇస్తూ మళ్ళీ ప్రవేశం కల్పిస్తున్నామని, దీని కోసం వారికి యూపీ ఎస్ సీ తరహాలో స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించి ఎంపిక చేసామని, ఇది పేద, బలహీన వర్గాల నిరుద్యోగ యువతకు కొండంత ధైర్యాన్ని ఇస్తుందని, వారికి కావాల్సిన కోచింగ్, మెంటర్షిప్ తో పాటు ఆర్థిక సహాయం అంది, వారు తమ పూర్తి సమయాన్ని పోటీ పరీక్షల పైననే కేటాయించే అవకాశం దొరుకుతుందని ఆయన వివరించారు. బీసీ స్టడీ సర్కిల్లో కోచింగ్ తీసుకుంటున్న యువతీ యువకులలో సివిల్ సర్వీసెస్ సాధించే దిశగా చేయాల్సిన ప్రయత్నాలపై ఇటీవల ఒక నిపుణుల కమిటీని నియమించామని, ఆ కమిటీ బీసీ స్టడీ సర్కిల్ ల అభివృద్ధికి, మెరుగైన సేవలు అందించేందుకు ఎన్నో సూచనలు చేసిందని, వాటిలో ప్రధానమైన సూచన అయిన స్టైపెండ్ పెంపుదలను తక్షణమే అమలు చేసామని, బీసీ స్టడీ సర్కిల్లో మరిన్ని మెరుగైన సేవలందించేందుకు కమిటీ చేసిన సూచనల అన్నిటినీ పరిశీలించామని, వాటన్నిటినీ అమలు చేసే దిశగా ఆదేశాలు ఇచ్చామని ఆయన అన్నారు.

ప్రతి బిసి స్టడీ సర్కిల్ భవనంలోని గోడలపై పోటీ పరీక్షలకు సంబంధించిన విజ్ఞాన విషయాలను, గ్రాఫ్ లు, మ్యాప్ లను పెయింటింగ్ రూపంలో వేయాలని, హైదరాబాదు బీసీ స్టడీ సర్కిల్లో మెట్ల మీద, గోడలపైన అంతటా పోటీ పరీక్షల్లో సాధారణంగా అడిగే చరిత్ర, జాగ్రఫీ, భారత రాజ్యాంగం, ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ కి సంబంధించిన ఎన్నో విశేషాలని పెయింటింగ్ రూపంలో గోడలపై అలంకరించి అందంగా ముస్తాబు చేశారని, దీనివల్ల తరగతి గదిలో లేని ఇతర సమయాల్లో కూడా ఆ పరిసరాల్లో ఉండే ఈ జ్ఞానపరమైన అంశాలను చూడటం ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని ఆర్జిస్తారని, మరింత గుర్తుపెట్టుకుంటారని, ఇలా గోడలు కూడా జ్ఞానాన్ని బోధించే తరహాలో రూపొందించిన విధానాన్ని ఆయన ప్రశంసించారు.

ప్రతి బిసి స్టడీ సర్కిల్ సొంత భవనాలలో స్టడీ రూమ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జా, కమిషనర్ శ్రీమతి బాల మాయా దేవి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ ఇతరులు పాల్గొన్నారు.

నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలి

- అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలుంటాయి
- జిల్లాలో ఆరు ప్రాంతాల్లో ప్రత్యేక రైస్ కౌంటర్లు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబరు 6: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలని, అధిక ధరలు వసూలు చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (సివిల్ సప్లయ్స్) డి. విజయేందర్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం తెలంగాణ బీపీటీ బియ్యం కిలో రూ.66, తెలంగాణ సోనా రూ.74, తెలంగాణ శ్రీరామగోల్డ్ రూ.79 చొప్పున విక్రయించాలని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలని సూచించారు. అధిక ధరల వసూళ్లపై ఇప్పటివరకు జిల్లాలో 10 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పౌరసర ఫరాలు, లీగల్ మెట్రాలజీ అధికారులు ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులకు నిర్ణీత ధరలకు బియ్యం అందించేందుకు జిల్లాలో ఆరు ప్రాంతాల్లో ప్రత్యేక రైస్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవి కలెక్టరేట్, మేడ్చల్; సాయి రైస్ డిపో, తూముకుంట; ఎస్ఎల్ఎ ఎస్ఎస్ ట్రేడర్స్, ఉప్పల్; శ్రీ సిద్ధేశ్వర ట్రేడర్స్, నేరేడ్‌మెట్; గణేష్ ట్రేడర్స్, చర్లపల్లి; శ్యామల ఎంటర్‌ప్రైజెస్, జేఎన్‌టీయూ రైతుబజార్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో బీసీల సంక్షేమం, ఆత్మగౌరవ భవనాల నిర్మాణంపై నిర్లక్ష్యం

- దాసోజు శ్రావం సమాధానం చెప్పాలి
- ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోత రోహిత్ ముదిరాజ్ డిమాండ్



హైద్రాబాద్ నవంబర్ 6 : పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల సంక్షేమం, ఆత్మగౌరవ భవనాల నిర్మాణంపై ఎందుకు నిర్లక్ష్యం వహించిందో సమాధానం చెప్పాలని ఖైరతాబాద్ ణజజ అధ్యక్షులు మోత రోహిత్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్వహణ, నియామకాల్లో పారదర్శకత తీసుకురావడం, వాటిని కొందరు వ్యక్తులు లేదా కుటుంబాల వ్యక్తిగత ఆస్తులుగా మార్చకుండా చూడటమే జీవో నెంబర్ 14 ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఉద్దేశపూర్వకంగా రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు బీసీ సంఘాల పేరుతో ట్రస్టులు ఏర్పాటు చేసి, వాటి నిబంధనల్లో జీవితకాల ఆధిపత్యం, కుటుంబ వారసత్వానికి అవకాశం కల్పించే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. ముఖ్యంగా బండ ప్రకాష్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన ట్రస్టులో తన కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ప్రాధాన్యత కల్పిస్తే దానిని వికేంద్రీకరణ అంటారా? లేక కుటుంబ పెత్తనం అంటారా? అని ప్రశ్నించారు. బీసీ ఆత్మగౌరవ భవనాలు ఏ ఒక్క నాయకుడి సొంత ఆస్తులు కావు. అవి ఆయా కులాల ప్రజలందరికీ చెందాల్సిన సామాజిక ఆస్తులు. వాటి నిర్వహణలో పారదర్శకత ఉండాలి, అందరికీ సమాన ప్రాతినిధ్యం ఉండాలి. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల పర్యవేక్షణలో బాధ్యతాయుతమైన విధానాన్ని తీసుకొస్తోంది. బీసీలకు చెందాల్సిన ఆస్తులు, నిధులు కొందరి వ్యక్తిగత నియంత్రణలోకి వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఏం చేశారు అని ప్రశ్నించారు. ఢిల్లీలో పార్టీ కార్యాలయాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణలో బీసీ ఆత్మగౌరవ భవనాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వాటికి చైర్మన్లను నియమించి బీసీలకు రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యం కల్పించే దిశగా చర్యలు చేపట్టిందన్నారు. అంతేకాకుండా మహాత్మా జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే వంటి మహనీయులతో పాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న వంటి బీసీ మహనీయుల చరిత్ర, సేవలకు తగిన గుర్తింపు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బీసీల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

దాసోజు శ్రవణ్‌కు బహిరంగ సవాల్

బీసీల సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు ఉందా అని రోహిత్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు సంబంధించిన అంశంపై బీఆర్ఎస్ నాయకులు ఎందుకు గట్టిగా ప్రశ్నించడం లేదని నిలదీశారు.

బీసీల సంక్షేమం, ఆత్మగౌరవ భవనాలు, కుల కార్పొరేషన్లు, 42 శాతం రిజర్వేషన్లు, బీసీల రాజకీయ ప్రాతినిధ్యం వంటి ప్రతి అంశంపై దాసోజు శ్రవణ్‌తో ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని మోత రోహిత్ ముదిరాజ్ సవాల్ విసిరారు.

బీసీల ఆత్మగౌరవం పేరుతో కొందరి ఆధిపత్యాన్ని కాపాడుకోవడం కాదు, బీసీలందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మోత రోహిత్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

ఈనెల 12న జిల్లెల్లగూడలో యాదవ సమ్మేళనం

హైదరాబాద్ నవంబర్.6: జిల్లెల గూడ యాదవ 12వ సదర్ సమ్మేళన వేడుకలు ఈనెల 9న వివేకానంద ఎక్స్ రోడ్ జిల్లేలగూడలో నిర్వహిస్తున్నారు. సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రంగా రెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ బి సిద్దేశ్వర చారి హాజరుతున్నట్లు సమ్మేళన కమిటీ అధ్యక్షులు ఐచ్చబోయిన రమేష్ యాదవ్, కమిటీ సభ్యులు కాశీరాం యాదవ్, నరసింహ యాదవ్, సైదులు యాదవ్, గడ్డం జగన్ ముదిరాజులు తెలిపారు ఈ మేరకు నేడు సిద్దేశ్వర చారిని కలిసి ఆయన నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు.



రాయదుర్గం యాదవ సంఘం ఎన్నికలలో గెలిచిన యాదవులందరినీ సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మరియు కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్



ప్రజాబలం ప్రతినిధి నరేష్ నవంబర్ 6 : దర్గా యాదవ సంఘం ఎన్నికలలో గెలిచిన యాదవ సంఘం అధ్యక్షులు అప్పల యాదవ్. యువజన విభాగం అధ్యక్షులు దానబోయిన రాజు యాదవ్ మరియు కమిటీ సభ్యులకు అందరికీ ఘనంగా సన్మానించిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగోరూ శ్రీనివాస్ యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర యువజన విభాగం నాయకులు అందేలా కుమార్ యాదవ్, పెద్ద ఎత్తున యాదవ బంధుమిత్రులు పాల్గొని నూతనంగా ఎన్నుకున్న అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపినారు ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో విజేతలందరికీ ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ యాదవ్ సంఘం ప్రతినిత్యం రాయదుర్గంలోని యాదవ బంధువులకు సేవలు అందిస్తూ మరి రాయదుర్గం గ్రామ ప్రజలకు కూడా ఏ అవసరం ఉన్న సంఘం ముందు ఉండి పని చేస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు.యాదవులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ముందుకు ఎదగాలని వారు యాదవుల సంఘం సభ్యులందరికీ సూచన చేసినారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా సమాజంలో మన వంతు సేవగా రాజకీయంగా ఎదిగినప్పుడే మన యాదవ జాతికి మేలు జరుగుతుందని అన్నారు ఐక్యమత్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ఐక్యమత్యం మహాబలం సంఘం సంఘటితంగా ఉన్నప్పుడే సమాజం బాగుపడుతుంది. సంఘం ఎంత పట ిష్టంగా ఉంటుందో సంఘటిత పోరాటం కూడా అంతే గట్టిగా ఉంటుంది. సంఘం సంఘం తరఫున కాకుండా ప్రజల తరఫున పోరాడేలా ఉండాలి. యాదవ ప్రజల హక్కులను కాపాడేలా ఉండాలి. గెలిచిన వారందరూ కూడా యాదవ సమాజం కోసం పనిచేస్తారని ఆశిస్తున్నాను.

రామప్ప శిల్పకళ.. నాటి సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనం

☛కాకతీయుల నిర్మాణ కౌశలం అద్భుతం

☛ రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఐఏఎస్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06 పాలం పేట :శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పర్యాటక మార్గదర్శి గోరంట్ల విజయ్ కుమార్ కాకతీయుల చరిత్ర, రామప్ప ఆలయ నిర్మాణ విశేషాలు, శిల్పకళా వైభవాన్ని వివరించారు. నీటిలో తేలియాడే ఇటుకలు, ఆలయ నిర్మాణంలో ఉపయోగించిన డోలరైట్, బసాల్ట్, ఇసుకరాయి, సాండ్‌బాక్స్ సాంకేతికత గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఆలయంలోని శిల్పాలను పరిశీలిస్తూ, ఆలయ చరిత్ర, నిర్మాణ ప్రత్యేకతలపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు.
శిల్పి పేరుతో ఆలయం ప్రాచుర్యం పొందడం రామప్ప ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఆలయ శిల్పాల్లో చరిత్ర, పురాణాల తోపాటు నాటి వస్త్రధారణ, కళలు, ఆటలకు సంబంధించిన అంశాలను ప్రతిబింబించిన తీరు విశేషమని అన్నారు. ఆనాటి జీవన విధానాన్ని, కళా వైభవాన్ని శిల్పాల రూపంలో భవిష్యత్ తరాలకు అందించిన వారసత్వ సంపద అమోఘమని కొనియాడారు.అనంతరం ప్రసాద్ పథకం కింద చేపడుతున్న నిర్మాణ పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా ఆలయ పరిసరాల్లో భక్తులు, పర్యాటకుల కోసం కల్పిస్తున్న సదుపాయాల గురించి ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గిరిబాబు, ఎంపీడీఓ రాజు, ఎస్సై రాజు, డిప్యూటీ రేంజ్ అధికారి మధుబాబు, ఆర్ఐ రమేష్, జీపీఓ సూరయ్య, పర్యాటక పోలీసులు దశరథ్, శ్రీనివాస్, అరుణ్, శ్రీకాంత్, బద్రు, రెవెన్యూ, పోలీసు, అటవీ, పురావస్తు, దేవాదాయ, పర్యాటక శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం



☛సర్కారు వివక్ష పై సమరానికి సిద్ధం కావాలి

☛రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్, నవంబర్ 06: రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. అన్ని జిల్లాల్లో టిడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని సూరారంలో గల బాబు జగ్జీవన్ రామ్-అంబేద్కర్ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాల్గవ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, ఏ ఒక్క పత్రికకు అనుకూలం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల కోసమే పుట్టిన టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షం ఉండదని జర్నలిస్టుల పక్షాన సమస్యలపై పోరాడుతుందని అన్నారు. జర్నలి స్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, జర్నలిస్టుల ఇళ్ళస్థలాలు, అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు తదితర సంక్షేమ పథకాల సాధనకు పోరాటం చేస్తామని, ఈ పోరాటాలకు జర్నలిస్టులు ఐక్యంగా సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ,
రాష్ట్రంలోని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. గతంలో సంఘంలో కీలక పదవులు అనుభవించిన కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘ ప్రతిష్ఠను దెబ్బతీశారని, ప్రస్తుతం టిడబ్ల్యూజేఎఫ్ ను మళ్లీ బలోపేతం చేసి జర్నలిస్టుల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంగూరు గోవిందరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ, ఉపాధ్యక్షులుగా డప్పు రామస్వామి, మంజుల రెడ్డి, దివాకర్, వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మచారి, కోశాధికారిగా కొండా సంజీవ కుమార్, సంయుక్త కార్యదర్శిగా శ్రీశైలం, ప్రచార కార్యదర్శిగా మధు, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, సుస్మిత, సాయిరాజ్, ఆనంద్, కుమార్ గౌడ్, శ్యాం ముదిరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ గా ప్రవీణ్ రాజ్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా తేజోమూర్తి, జిల్లా కమిటీ ప్రచార కార్యదర్శిగా వీరేష్ ముదిరాజ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ గా దుర్గారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా శ్యామల వెంకటేష్ తదితరులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, జగదీష్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, మేడ్చల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కావాలి మోహన్, కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు యాకయ్య, సీనియర్ జర్నలిస్టులు శివ పార్వతి, స్వప్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు సామ్రాజ్యం ఆపరేషన్ బ్లాక్ థండర్ సినిమా ట్రైలర్, పోస్టర్ ఆవిష్కరణ



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 06 (ప్రజాబలం): సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,ఐపీఎస్ చేతుల మీదుగాఆవిష్కరణసంగారెడ్డి,మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన తెలుగు అవగాహన చిత్రం "మత్తు సామ్రాజ్యం ఆపరేషన్ బ్లాక్ థండర్" సినిమా ట్రైలర్ మరియు పోస్టర్‌ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమం బీబీఎంఏ పోలీస్ ఈ : న్యూస్ స్టేట్ ఇన్‌చార్జ్ ఝాన్సీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది,ఈసందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఎంబీబీఏ పోలీస్ ఈ న్యూస్ డైరెక్టర్లు మరియు బృంద సభ్యులను అభినందించారు, ప్రజల్లో సామాజిక బాధ్యత, మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమనిపేర్కొన్నారు భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే అవగాహన కార్యక్ర మాలను కొ నసాగించాలని, బృందానికి సూచించారు ,డైరెక్టర్లు,కె.శ్రీనివాస్ మూర్తి,కె. పద్మలత ,ఎం, భాస్కర్,ఎస్ట్రీనివాస్.బిబిఎంఏ పోలీస్ ఈ న్యూస్, దివాయిస్ ఆఫ్‌ఇండియాన్ పోలీస్‌వెబ్‌సైట్:

గాలికి దీపాలు ఆరిపోకుండా ఉండేందుకు చిట్కా, ఎంత గాలొచ్చినా ఇక నో టెన్షన్



దీపావళి రోజున ఇంట్లో ఇంటి చుట్టూ ఇలా ఎక్కడ చూసినా దీపాలే కనిపిస్తాయి. ఎన్ని దీపాలు పెడితే అంత అందం అన్నట్లుగా చాలా మంది ఎక్కువ దీపాలని వెలిగిస్తారు. గుమ్మాలకి ఇరువైపులా, మెట్లపైన, మేడపైన ఇలా ఇంట్లో ఇంటి చుట్టూ ఎక్కడైనా సరే వెలుగులు కనిపించాలని దీపాలు వెలిగిస్తారు. దీంతో ఒక్కసారి కన్నుల పండుగ్గా ఉంటుంది. అంతా బానే ఉంది కానీ, బయట పెట్టిన దీపాలు గాలికి ఆరిపోతుంటాయి. అలా కాకుండా ఉండేందుకు ఏం చేయాలి?



దీపావళి రానే వచ్చింది. ఒక తెలుగు ఇళ్ళన్ని దీపాల వెలుగుల్లో కళకళలాడతాయి. అన్ని పండుగలని ఉదయాన్నే సెలబ్రేట్ చేసుకుంటే దీపావళి రోజున మాత్రం రాత్రి కోసం ఎదురు చూస్తారు. నల్లని చీకట్లలో వెలుగులు పంచే దీపాలని వెలిగిస్తుంటారు. ఇంట్లో, ఇంటి బయట దీపాలను పెడుతూనే ఉంటారు. కొంతమంది ప్రతీసారి గాలికి ఆరిపోతుంటే బాగోదని ఆర్టిఫీషియల్ దియాస్ కొంటే చాలా మంది దీపాలు ఉంటేనే బాగుంటుందని మరీ దీపాలు పెడుతుంటారు. అయితే, నిజంగానే దీపాలే బాగుంటాయి. కానీ, అవి గాలికి ఆరిపోవడం ప్రతీసారి మళ్లీ వాటిని వెలిగించడం కాస్తా ఇబ్బందిగా ఉంటుంది. అలా కాకుండా దీనికంటూ ఓ చిట్కా ఉంది. అదే నెయిర్ పాలిష్. నెయిర్‌పాలిష్ రాయడం వల్ల దీపాలు ఎక్కువసేపు వెలిగేలా చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.వెలిగించిన దీపాలు త్వరగా ఆరిపోతే ఇబ్బంది పక్కనపెడితే అదో అశుభంగా అనుకుంటారు. అందుకే, దీపాలు ఆరనివ్వొద్దు. ఇంట్లో ఉన్న దీపాలని ఆరిపోకుండా చూడగలం. అవి కూడా కొన్నిసార్లు ఫ్యాన్ ఎక్కువగా పెట్టాలంటే భయపడతాం. అలా కాకుండా మనం నెయిల్ పాలిష్‌ని అప్లై చేయాలి.
దీపావళి పండుగకి క్యాండిల్ దీపాలు ఇంట్లోనే చేసేయండి, చాలాసేపటి వరకూ వెలుగుతాయ్, పైగా దోమలు పారిపోతాయ్
ఇది చదివారా:దీపావళి పండుగకి క్యాండిల్ దీపాలు ఇంట్లోనే చేసేయండి, చాలాసేపటి వరకూ వెలుగుతాయ్, పైగా దోమలు పారిపోతాయ్
దీపాలని వత్తులతో వెలిగిస్తాం. ఆ వత్తుల చివర్లో మనం నెయిల్ పాలిష్ రాస్తే చాలు. దీని వల్ల దీపాలు గాలికి త్వరగా ఆరిపోకుండా ఉంటాయి. పైగా వెలిగించేటప్పుడు త్వరగా వెలుగుతాయి కూడా. దీనికోసం వత్తి చివరన రాసిన నెయిల్ పాలిష్ పూర్తిగా ఆరనివ్వాలి. దీనికోసం మనం ఏ నెయిర్‌పాలిష్ అయినా వాడొచ్చు. ఇక్కడ మీరో మరో బోనస్ టిప్

దీపావళి రానే వచ్చింది. ఒక తెలుగు ఇళ్ళన్ని దీపాల వెలుగుల్లో కళకళలాడతాయి. అన్ని పండుగలని ఉదయాన్నే సెలబ్రేట్ చేసుకుంటే దీపావళి రోజున మాత్రం రాత్రి కోసం ఎదురు చూస్తారు. నల్లని చీకట్లలో వెలుగులు పంచే దీపాలని వెలిగిస్తుంటారు. ఇంట్లో, ఇంటి బయట దీపాలను పెడుతూనే ఉంటారు. కొంతమంది ప్రతీసారి గాలికి ఆరిపోతుంటే బాగోదని ఆర్టిఫీషియల్ దియాస్ కొంటే చాలా మంది దీపాలు ఉంటేనే బాగుంటుందని మరీ దీపాలు పెడుతుంటారు. అయితే, నిజంగానే దీపాలే బాగుంటాయి. కానీ, అవి గాలికి ఆరిపోవడం ప్రతీసారి మళ్లీ వాటిని వెలిగించడం కాస్తా ఇబ్బందిగా ఉంటుంది. అలా కాకుండా దీనికంటూ ఓ చిట్కా ఉంది. అదే నెయిర్ పాలిష్. నెయిర్‌పాలిష్ రాయడం వల్ల దీపాలు ఎక్కువసేపు వెలిగేలా చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.వెలిగించిన దీపాలు త్వరగా ఆరిపోతే ఇబ్బంది పక్కనపెడితే అదో అశుభంగా అనుకుంటారు. అందుకే, దీపాలు ఆరనివ్వొద్దు. ఇంట్లో ఉన్న దీపాలని ఆరిపోకుండా చూడగలం. అవి కూడా కొన్నిసార్లు ఫ్యాన్ ఎక్కువగా పెట్టాలంటే భయపడతాం. అలా కాకుండా మనం నెయిల్ పాలిష్‌ని అప్లై చేయాలి.
దీపావళి పండుగకి క్యాండిల్ దీపాలు ఇంట్లోనే చేసేయండి, చాలాసేపటి వరకూ వెలుగుతాయ్, పైగా దోమలు పారిపోతాయ్
ఇది చదివారా:దీపావళి పండుగకి క్యాండిల్ దీపాలు ఇంట్లోనే చేసేయండి, చాలాసేపటి వరకూ వెలుగుతాయ్, పైగా దోమలు పారిపోతాయ్
దీపాలని వత్తులతో వెలిగిస్తాం. ఆ వత్తుల చివర్లో మనం నెయిల్ పాలిష్ రాస్తే చాలు. దీని వల్ల దీపాలు గాలికి త్వరగా ఆరిపోకుండా ఉంటాయి. పైగా వెలిగించేటప్పుడు త్వరగా వెలుగుతాయి కూడా. దీనికోసం వత్తి చివరన రాసిన నెయిల్ పాలిష్ పూర్తిగా ఆరనివ్వాలి. దీనికోసం మనం ఏ నెయిర్‌పాలిష్ అయినా వాడొచ్చు. ఇక్కడ మీరో మరో బోనస్ టిప్
మనం ఎక్కువ రోజులు వాడని నెయిర్ పాలిష్‌ని ఇలా వత్తులకి రాయడానికి వాడొచ్చు. కొన్ని నెయిల్ పాలిష్‌లు త్వరగా గట్టిపడతాయి. వీటిని మనం గోర్లకి పెట్టలేం. అలాంటి వాటిని కూడా వాడొచ్చు. దీంతో పనికి రాని నెయిర్‌పాలిష్ పనికొచ్చేలా వాడొచ్చు. దీంతో ఏది వేస్ట్ కాకుండా ఉంటుంది. అయితే, ఇక్కడ అసలు నెయిల్ పాలిష్ ఎలా పనిచేస్తుందనే డౌట్ వస్తుంది. దానికి కారణాలు ఉన్నాయి. నెయిల్ పాలిష్‌లో కొన్ని కెమికల్స్ వత్తి చుట్టూ ఓ పొరలా ఏర్పడి వత్తికి తేమ, నీరు అంటకుండా చూస్తాయి. నెయిల్ పాలిష్‌లో వత్తిని వెలిగిస్తే త్వరగా వెలుగుతాయి.అయితే, ఇక్కడ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నెయిల్ పాలిష్‌లో కెమికల్స్ ఉంటాయి. వీటిని కాల్చినప్పుడు వచ్చే పొగనునేరుగా పీల్చొద్దు.
ఇక వీలైతే బయట వెలిగించే దీపాలకే ఈ టిప్ వాడితే మంచిది.అలా అని ఎక్కువగా నెయిల్ పాలిష్ రాయొద్దు. దీంతో కెమికల్స్ పెరుగుతాయి.

135 లక్షల వ్యాయంతో సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువల నిర్మాణం



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06వెంకటాపురం:శుక్రవారం వెంకటాపూర్ మండలం రామాంజపురం గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీఆర్ఆర్ ఎస్సీపీ , ప్లెయిన్ నిధులు రూ.135 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలను, సీఆర్ఆర్ 2025-26 నిధులు రూ.150 లక్షల అంచనా వ్యయంతో ఆర్అండ్బీ రోడ్డు రామాంజపురం నుంచి వినాయక రైస్మిల్ పంచముఖాలయం వరకు నిర్మించిన రోడ్డును రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.

శ్రీ రామలింగేశ్వర స్వామికి ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించిన ఉద్యోగులు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06వెంకటాపురం :ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ప్రవేశపెట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా 25వ రోజుకు చేరుకుంది శుక్రవారం ధన్వంతరి జయంతి సందర్భంగా ములుగు జిల్లా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ రామప్ప దేవాలయాన్ని సందర్శించి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించి తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరేలా చేయాలని వినతి పత్రం సమర్పించి స్వామిని వేడుకున్నారు

న్యూయార్క్‌లో టీటీఏ బోర్డ్ మీటింగ్

2026 విజయాలు, చార్లెట్ కన్వెన్షన్ సక్సెస్‌పై సంబరాలు



న్యూయార్క్ నవంబర్ 6:తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) బోర్డ్ మీటింగ్ న్యూయార్క్‌లోని రాడిసన్ హోటల్‌లో జరిగింది. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, అడ్వైజరీ కౌన్సిల్ మరియు అమెరికా నలుమూలల నుండి వచ్చిన ప్రాంతీయ నాయకులతో సహా సుమారు 150 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2025-2026లో సంస్థ సాధించిన విజయాలను సమీక్షించడంతో పాటు, తెలుగు కమ్యూనిటీకి నిరంతరం సేవలందించే ప్రాధాన్యతలపై వారు చర్చించారు.చార్లెట్ కన్వెన్షన్‌ను అద్భుతంగా విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమించిన కన్వెన్షన్ బృందాన్ని, దేశవ్యాప్తంగా ఉన్న కమిటీ సభ్యులను డాక్టర్ మల్లారెడ్డి పైళ్ల అభినందించారు. కన్వెన్షన్ గ్రాండ్ సక్సెస్ కావడంలో విశేష కృషి చేసిన చైర్మన్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది, కన్వెన్షన్ కన్వీనర్ ప్రవీణ్ చింత, కోఆర్డినేటర్లు నరేన్ దేవరపల్లి, శేఖర్ రెడ్డి, అలాగే సహోదర్ పెద్దిరెడ్డి, శివ రెడ్డి, నరసింహ పెరుకలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టీటీఏ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది మాట్లాడుతూ.. సేవా డేస్, ఇండియాలో జరిగిన టీటీఏ 10వ వార్షికోత్సవ వేడుకలు, నార్త్ కరోలినాలోని చార్లెట్‌లో జరిగిన 2026 టీటీఏ కన్వెన్షన్ వంటి ముఖ్యమైన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు. ఈ విజయాలకు దోహదపడిన సమిష్టి కృషిని, కమ్యూనిటీ మద్దతును ఆయన గుర్తుచేసుకున్నారు. బోర్డ్ మీటింగ్ స్పాన్సర్‌లకు, డాక్టర్ మల్లారెడ్డి పైళ్లకు, టీటీఏ అడ్వైజరీ కమిటీకి, ప్రవీణ్ చింతకు వారి విలువైన మద్దతు, సహకారం అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో 2026 కన్వెన్షన్ బడ్జెట్/ఖర్చులు, సభ్యత్వాలపై కూడా సమీక్షలు, చర్చలు జరిగాయి. అలాగే, 2027 జనవరి చివరి వారంలో నిర్వహించాలని భావిస్తున్న తదుపరి సమావేశ వివరాలను కూడా చర్చించారు. భవిష్యత్ ప్రణాళికలు, సంస్థాగత ప్రాధాన్యతలు, రాబోయే కార్యక్రమాలపై చర్చించేందుకు కొత్తగా ఏర్పడే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మరియు ఎగ్జిక్యూటివ్ బాడీతో ఈ తదుపరి సమావేశం జరగనుందని అంచనా.బోర్డ్ మీటింగ్ ఏర్పాట్లలో అంకితభావంతో పనిచేసి, దాన్ని గొప్ప సక్సెస్ చేసిన టీటీఏ న్యూయార్క్ బృందాన్ని అందరూ అభినందించారు.

అమెరికాలోని తెలుగు కమ్యూనిటీ ఎదుర్కొంటున్న సవాళ్లు, టీటీఏ అందించగల సేవలు, భవిష్యత్ సామాజిక కార్యక్రమాలపై నాయకత్వం చర్చించింది. 2025-2026 విజయాల స్ఫూర్తితో సమిష్టి నాయకత్వం ద్వారా టీటీఏ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలనే సరికొత్త ఉత్సాహంతో ఈ సమావేశం ముగిసింది.

వరద బాధితులకు అండగా ముప్పా విజయబాబు.. బాధిత కుటుంబాలకు భరోసా!





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06:మురసు తుఫాన్ బీభత్సంతో సత్తుపల్లిలో వరద బాధితుల కష్టాలు తెలుసుకునేందుకు మాజీ టీజీఐడీసీ చైర్మన్ ముప్పా విజయబాబు క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో బేతుపల్లి చెరువులో ఉద్ధృతి పెరిగింది. దీంతో సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలోకి వరద నీరు చేరి పలువురు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వరద నీటిలో చిక్కుకుని అనంతరం సురక్షితంగా బయటపడిన బాధిత కుటుంబాలను ముప్పా విజయబాబు పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, ఈ ఆపత్కాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అంతేకాకుండా బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించేలా అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్, 6వ వార్డు కౌన్సిలర్ సుజల రాణి, బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు), కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, ముప్పా అభిమానులు పాల్గొన్నారు.

కంగన్ హాల్ నుంచి పెట్రోల్ బంక్ దాకా... మహిళలే వ్యాపారవేత్తలు!

- మహిళా శక్తే రాష్ట్ర ప్రగతికి మూలం
- ప్రాజెక్టుల నుంచి పింఛన్ల దాకా... మహిళల ఆర్థిక పురోగతికే ప్రభుత్వం ప్రాధాన్యం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06ములుగు: శుక్రవారం ములుగు మండలంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జంగాలపల్లి, ఇంచర్ల గ్రామాల్లో మొత్తం రూ.11 లక్షలతో ఏర్పాటు చేసిన ఐదు దుకాణాలను మంత్రి ప్రారంభించారు. బ్యాంకు లింకేజీ ద్వారా జంగాలపల్లిలో ఏర్పాటు చేసిన వస్త్ర దుకాణం, కంగన్ హాల్, కిరాణా దుకాణంతోపాటు గ్రామ సంఘం కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా ఇంచర్లలో ఏర్పాటు చేసిన రెండు కిరాణా దుకాణాలను ప్రారంభించారు.తదనంతరం ములుగు మండలం గట్టమ్మ ప్రాంతంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సహకారంతో రూ.150 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న గట్టమ్మ మహిళా సమాఖ్య ఫిల్లింగ్ స్టేషన్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం ఇంచర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కిరాణా, వస్త్ర, గాజుల దుకాణాలతోపాటు పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ యూనిట్లు, బస్సుల నిర్వహణ, యూనిఫాంల కుట్టు వంటి రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు తమకు అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.గట్టమ్మ మహిళా సమాఖ్య పెట్రోల్ బంకు నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి మహిళా సంఘాలకు అప్పగించాలని బీపీసీఎల్ ప్రతినిధులను మంత్రి కోరారు. శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన బీపీసీఎల్ ప్రతినిధి సుధీర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నిర్మాణం పూర్తయిన తర్వాత జిల్లాలోని మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో పెద్ద ఎత్తున ప్రారంభోత్సవం నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ విక్రయాల నిర్వహణను మహిళలు చేపట్టి, సమాఖ్య సభ్యులకు ఆదాయం సమకూర్చేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళల రాకపోకలకు ఆర్థిక భారం తగ్గిస్తోందని, మహిళల పురోగతికి ఉపయోగపడే అవకాశాలను విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



ఈ నెల 8న ఆదివారం కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రంలో కొత్తగా దాదాపు నాలుగున్నర లక్షల మందికి పింఛన్లు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. వీరిలో మూడున్నర లక్షల మందికి పైగా మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో గుర్తించి పంపిన అర్హుల వివరాల ఆధారంగా ఒంటరి మహిళలు, భర్తలు లేని మహిళలకు పింఛన్లు అందించనున్నట్లు తెలిపారు.విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 22 సబ్‌స్టేషన్లు మంజూరైనట్లు తెలిపారు. జిల్లా అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతుల కల్పనకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, సరిచేసే పనులకు ఇటీవల రూ.3 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇంకా అవసరమైన గ్రామాలను గుర్తించి ఆయా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం కొత్త ఉపకేంద్రాలు అవసరమైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి తెలిపారు. ప్రజల నుంచి వచ్చే అవసరాలను కూడా అధికారుల దృష్టికి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే శంకుస్థాపన చేసిన విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అనవసర అంతరాయాలు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నట్లు వస్తున్న అంశాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, అదనపు డీఆర్‌డీఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మజ, బీపీసీఎల్ ప్రతినిధి సుధీర్, విద్యుత్ శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల కేంద్రం తరలింపుపై కదిలిన యంత్రాంగం!

- మచ్చ బొల్లారం వ్యర్థాల సమస్యకు పరిష్కార దిశగా అడుగులు
- కలెక్టర్ గుర్తించిన నాలుగు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలు విజయభారతి సయాని

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబరు 6: మచ్చ బొల్లారంలోని హిందూ శ్మశానవాటిక ప్రాంతంలో డంపింగ్ యార్డు తరహాలో వ్యర్థాల నిర్వహణ జరుగుతోందన్న ఆందోళనల నేపథ్యంలో ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను మరోచోటికి తరలించేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గుర్తించిన నాలుగు ప్రత్యామ్నాయ స్థలాలను జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) సభ్యురాలు విజయభారతి సయాని శుక్రవారం సందర్శించి పరిశీలించారు.ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఏర్పాటుకు ఏ ప్రాంతం అనువుగా ఉంటుందనే అంశంపై ఆమె అధికారులతో చర్చించారు. నాలుగు స్థలాల భౌగోళిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వ్యర్థాల నిర్వహణకు వాటి అనుకూలతను పరిశీలించారు. ప్రస్తుత ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పరిస్థితులు, తరలింపు ప్రతిపాదన వెనుక ఉన్న కారణాలను కలెక్టర్, మున్సిపల్ అధికారులు వివరించారు.

శ్మశానవాటిక ప్రాంతంలో వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని ప్రజారోగ్యం, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని ఈ పరిశీలనలో దృష్టి సారించారు. స్థానిక ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ తరలింపునకు అనువైన స్థలాన్ని గుర్తించే అంశాన్ని సమీక్షించారు.



ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, అదనపు కమిషనర్ సి.ఎన్.రఘు ప్రసాద్, అర్డీవోలు వెంకట్‌రెడ్డి, శ్యాంప్రకాష్, తహసీల్దార్లు రాములు, మతిన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ.. వన్యప్రాణుల రక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

- వన్యప్రాణుల వేట, అటవీ అగ్ని ప్రమాదాల నివారణకు సంయుక్త ప్రణాళిక రూపొందించాలి
- రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఐఏఎస్





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 06 తాడ్వాయి:
శుక్రవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాలతో కలిసి తాడ్వాయి అటవీ ప్రాంతం, ఏటూరునాగారం అభయారణ్యం, జలగలంచ దుర్గం గుట్ట ప్రాంతం, కొండాయి ఫారెస్ట్ వాచ్ టవర్ గుత్తికోయ హాబిటేషన్ ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల విశిష్టతలు, అటవీ సంరక్షణ చర్యలు, పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ, ప్రస్తుత పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ములుగు జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని సుందరమైన ప్రకృతి, తాడ్వాయి, ఏటూరునాగారం ప్రాంతాల్లోని అటవీ అందాలను పరిశీలించాలని నిర్ణయించుకున్నానని, అందులో భాగంగానే ఈ పర్యటన చేపట్టినట్లు పేర్కొన్నారు. దట్టమైన అడవులు, సమృద్ధమైన జీవవైవిధ్యం ములుగు జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతున్నాయని అన్నారు.వన్యప్రాణులను వేటాడటం అమానవీయమని, చట్టవిరుద్ధమైన ఇటువంటి చర్య లను తీవ్రంగా పరిగణించాలని తెలిపారు. ఇటీవల ఒక అడవి దున్న ను వేటాడిన ఘటనను జిల్లా అటవీ అధికారి తన దృష్టికి తీసుకు వచ్చారని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలకు పాల్ప డుతున్న వారిని గుర్తించి, వాటి వెనుక ఉన్న కారణాలను సమగ్రంగా పరిశీలించి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకో వాలని సూచించారు. వన్యప్రాణుల రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు వేటను అరికట్టేందుకు పోలీసు, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.
అటవీ అగ్ని ప్రమాదాలు జరిగిన తర్వాత వేగంగా స్పందించడం ఎంత అవసరమో, అసలు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అంతకంటే ముఖ్యమని పేర్కొ న్నారు. వన్యప్రాణుల వేట, అగ్ని ప్రమాదాల నివారణకు కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, అటవీ సంరక్షణాధికారులు సంయుక్తంగా కార్యా చరణ రూపొందించాలని సూచించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గుత్తికోయల గుంపును సందర్శించి, వారి జీవన పరిస్థితులు, ఉపాధి అవకాశాలను పరిశీలించినట్లు చెప్పారు. అడవులను నరికివేయకుండా జీవనోపాధి పొందేందుకు వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించవచ్చనే అంశంపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. అడవులను నరికివేయడం చట్టవిరుద్ధమని, అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని వారికి వివరించారు. అటవీ సంపదకు నష్టం కలిగించకుండా ఇతర ఉపాధి మార్గాల ద్వారా జీవనోపాధి పొందాలని సూచించారు. అభయారణ్యాన్ని మరింత మెరుగ్గా సంరక్షిస్తూ అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలను కూడా పరిశీలించినట్లు పేర్కొన్నారు.ప్రకృతి, అటవీ సంపదతోపాటు చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలు ములుగు జిల్లాలో ఉన్నాయని అన్నారు. అటవీ సంరక్షణ, పర్యాటక అభివృద్ధి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తే జిల్లాలో అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పర్యటనలో పరిశీలించిన అంశాలపై రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్కతో చర్చించి, ఆమె సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌కు తిరిగి వెళ్లిన అనంతరం జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఎల్‌నినో ప్రభావాలపై ముందస్తు కార్యాచరణ అవసరమని జయేశ్ రంజన్ తెలిపారు. వచ్చే నెల హైదరాబాద్‌లో నిర్వహిం చనున్న గ్లోబల్ సమ్మిట్‌లో ఈ అంశంపై ప్రత్యేక సదస్సు ఏర్పా టు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, అటవీ జీవులతోపాటు అధిక ఉష్ణోగ్రతల్లో ఆరుబయట పనిచేసే కార్మికులు, గిగ్ వర్కర్లపై పడే ప్రభావాలను చర్చించనున్నట్లు వివరించారు. నిపుణుల సలహాలు, ఇతర ప్రాంతాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాల ఆధారంగా తక్షణ, ఏడాది, ఐదేళ్ల కాలానికి అవసరమైన చర్యలను పరిశీలిస్తామని తెలిపారు. ప్రభావం తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందుగానే సన్నద్ధమవుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ సంతాన సాఫల్య కేంద్రాలకు కఠిన నియంత్రణ

(హెచ్. ప్రతాప్)

సంతానం కోసం పరితపించే దంపతుల ఆశలను వ్యాపార అవకాశాలుగా మార్చు కోవడం ఎంతటి అమానవీయత! మాతృత్వం కోసం ఎదురుచూసే మహిళల భావోద్వేగాలను ఆసరాగా చేసుకుని, వైద్యసేవల ముసుగులో అక్రమాలకు పాల్పడటం కేవలం చట్టవిరు ద్ధమైన చర్య మాత్రమే కాదు. మానవత్వానికే మచ్చ. తెలంగాణలో ఇటీవల వెలుగుచూసిన అండాల అక్రమ సేకరణ ఆరోపణలు సంతాన సాఫల్య కేంద్రాల నిర్వహణ, వైద్యనైతికత, మహిళల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.హైదరాబాద్‌లో వెలు గుచూసిన అండాల అక్రమ సేకరణ వ్యవ హారానికి సంబంధించిన రెండు కేసుల్లో తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు వార్తలు వెల్లడించాయి. పోలీసుల ప్రకటన ప్రకారం వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహి ళలను రక్షించారు. ఆర్థిక ప్రలోభాలతో మహి ళలను రప్పించడం, వారి వ్యక్తిగత వివరాలను మార్చడం, అండాల సేకరణలో నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలపై దర్యాప్తు కొనసా గుతోంది. హార్మోన్ల ఇంజెక్షన్లను స్వాధీనం చేసు కున్నప్పటికీ వాటిని మహిళలకు వినియో గించారా అనే అంశం వైద్యపరంగా నిర్ధారణ కావాల్సి ఉంది.తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం 379 ప్రైవేటు సంతాన సాఫల్య కేంద్రాలను తనిఖీ చేయగా, 50 కేంద్రాల్లో వివిధ నిబంధనల ఉల్లంఘనలు గుర్తించారు. రెండు కేంద్రాల నమోదులను రద్దుచేసి, తొమ్మిది కేంద్రాల అనుమతులను తాత్కాలికంగా నిలిపివేశారు.
అయితే ఈ ఉల్లంఘనలన్నీ నకిలీ వైద్యసేవలకు సంబం ధించినవి కావు. రికార్డుల నిర్వహణ, సిబ్బంది వివరాలు, ఇతర పరిపాలనాపరమైన లోపాలు కూడా ఉన్నాయి.సహాయక పునరుత్పత్తి సా ంకేతికత నియంత్రణ చట్టం--2021, సరోగసీ నియంత్రణ చట్టం--2021 ప్రకారం సంబంధిత వైద్య కేంద్రాల నమోదు, ప్రమా ణాలు, సమ్మతి, రికార్డుల నిర్వహణకు నిబంధనలున్నాయి. ముఖ్యంగా అండదాతల ఆరోగ్య రక్షణ, నిర్దేశిత బీమా సదుపాయాలు, స్వచ్ఛంద సమ్మతిని నిర్ధారించాలి. ప్రతి కేంద్రంలో అర్హులైన వైద్యులు, ప్రమాణాలకు అనుగుణమైన ప్రయోగశాలలు ఉండేలా పర్యవేక్షించాలి.ఆర్థికంగా బలహీ నమైన మహిళలు మధ్యవర్తుల ప్రలోభాలకు గురికా కుండా ప్రత్యేక అవగాహన కల్పించాలి. చికిత్స వ్యయం, విజయావకాశాలు, వైద్యప రమైన ప్రమాదాలను రోగులకు స్పష్టంగా వివరించాలి. అతిశయోక్తి ప్రకటనలను నియంత్రించాలి. అక్రమాలు ఆధారాలతో నిర్ధారణైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
బాధితులకు వైద్య సహాయం, మానసిక సాంత్వన, న్యాయపరమైన రక్షణ అందిం చాలి.అదే సమయంలో నిబం ధనలకు అనుగుణంగా సేవలందిస్తున్న కేంద్రాల ప్రతిష్ఠను కాపాడటం కూడా అవసరం. నిరంతర తనిఖీలు, పారదర్శక నమోదు వ్యవస్థ, సులభమైన ఫిర్యాదుల పరిష్కార విధానం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలి.సంతాన సాఫల్య వైద్యం ఆశలను విక్రయించే వ్యాపారం కాకూడదు. జీవితాలకు వెలుగునిచ్చే బాధ్యతాయుతమైన వైద్యసేవగా నిలవాలి. సంతానం కోసం ఎదురుచూసే దంపతుల ఆశల తోపాటు అండదాతల ఆరోగ్యం, గౌర వం, హక్కులకు రక్షణ కల్పించినప్పుడే ఈ వైద్యరంగానికి నిజమైన విశ్వసనీయత లభిస్తుంది.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

- కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం
- తాగునీటి సమస్య రాకుండా ముందస్తు కార్యాచరణ
- పింఛన్ దరఖాస్తుల పరిశీలనకు నవంబర్ రెండో వారం గడువు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక పర్యవేక్షణ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 6: ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా జిల్లా కలెక్టర్లు మరింత చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నాణ్యత, వేగం పెంచాలని సూచించారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. శుక్రవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణం, భూసేకరణ తదితర అంశాలపై సమీక్షించారు.



తాగునీటి కోసం రూ.120 కోట్లు

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నందున అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తం కావాలని సీఎస్ సూచించారు. రాష్ట్రంలోని 565 మండలాల్లో ఆవాసాల వారీగా నీటి లభ్యత, అవసరాలను అంచనా వేసి కార్యాచరణ రూపొం దించాలన్నారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిన నేపథ్యంలో సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో తాగునీటి సమస్య నివారణకు ప్రభుత్వం రూ.120 కోట్లు కేటాయిం చిందని వెల్లడించారు. జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన కమిటీలు తరచూ సమావేశమై పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు.కరువు పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినట్లు గుర్తుచేశారు. వీబీ–జీ రామ్ జీ పథకం కింద ప్రస్తుతం రోజుకు 5.38 లక్షల పనిదినాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2027 మార్చి నాటికి 11 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి ఆవాసంలో ఉపాధి పనులు చేపట్టాలని, వివిధ శాఖల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేలా జలసిరి పథకం కింద ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు నిర్మించాలని, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చేపట్టిన పనులన్నింటినీ వచ్చే ఏడాది జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు.

38 వేల పింఛన్ దరఖాస్తులు పెండింగ్

చేయూత పథకం కింద అందిన 5.9 లక్షల దరఖాస్తుల్లో 38 వేల మినహా మిగిలిన వాటి పరిశీలన పూర్తయిందని సీఎస్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నవంబర్ రెండో వారంలోగా పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు విడతల్లో మంజూరైన 3.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు నిబంధనల ప్రకారం కేటాయించాలన్నారు.
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బస్తా సిమెంట్‌ను రూ.230కే అందించే అవకాశం కల్పించినందున ఆ సదుపాయాన్ని వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. గనుల శాఖ ఏర్పాటు చేసిన 'మన ఇసుక వాహనం' ద్వారా నిర్మాణాలకు అవసరమైన ఇసుకను అందించాలని ఆదేశించారు. అభివృద్ధి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

- విద్య, సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం
- ఓల్డ్ సిటీ అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు
- హజ్‌హౌస్ పక్కన అసంపూర్తి భవన నిర్మాణానికి రూ.25 కోట్లు
- మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్యా అవకాశాలు మరింత విస్తృతం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్:మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారి సామా జిక, ఆర్థిక, విద్యా అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.గత అసెంబ్లీ సమావేశంలో మైనార్టీల అభ్యున్నతి గురించి సమీక్ష నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలో భాగంగా శుక్రవారం ప్రజాభవన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ తో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మైనార్టీల విద్యాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, విద్యాసంస్థల నిర్మాణాలు, స్టడీ సర్కిళ్ల ఏర్పాటు, ఓల్డ్ సిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. మైనార్టీలకు విద్యా అవకాశాలను మరింత విస్తృతం చేసేందుకు నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం, ఆంక్షలు ఉండబోవని భరోసా ఇచ్చారు.
నాంపల్లిలోని హజ్‌హౌస్ పక్కన కొన్నేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. వివిధ రహదారుల విస్త రణ పనుల కోసం వినియోగించిన వక్ఫ్ భూములకు సంబంధించి జీహె చ్ఎంసీ నుంచి వక్ఫ్ బోర్డుకు రావాల్సిన నిధుల్లో రూ.25 కోట్లను ఈ భవన నిర్మాణం కోసం కేటాయించాలని ఆదేశించారు. నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ భవనంలో మైనార్టీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్‌తో పాటు మైనార్టీ సంక్షేమ శాఖకు చెందిన వివిధ కార్యాలయాలను ఏర్పాటు చేసుకునే అవ కాశం ఉంటుందని తెలిపారు.విద్యాసంస్థల భవన నిర్మాణాలకు సంబం ధించిన బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం ఉండదని స్పష్టం చేశారు. మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడే పాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, ఇతర విద్యాసంస్థలకు అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. మొఘల్‌పురా, బండ్లగూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన రెండు స్టడీ సర్కిళ్లకు సంబంధించి ఉన్న అడ్డంకులను తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ఈ రెండు ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్ల నిర్వహణకు అవసరమైన భవనాలను అందించేందుకు అక్బరుద్దీన్ ఒవైసీ సంసిద్ధత వ్యక్తం చేయగా, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారికంగా సమర్పించాలని కోరారు.మైనార్టీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం పరిధిని విస్తరిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ పథకం కింద ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే అర్హులైన విద్యార్థులు వెళ్లగలిగే దేశాల జాబితాలో ఈజిప్ట్, సౌదీ అరేబియాలను చేర్చేందుకు



అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. మైనార్టీల సంక్షేమానికి సంబంధించిన షాదీ ముబారక్ పథకం, ఇస్లామిక్ కల్చరల్ సెంటర్‌కు ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపు, రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనార్టీల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విడుదల తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. క్రైస్తవ మైనార్టీలకు సంబంధించిన సమస్యలను సైతం పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు సూచించారు.
మైనార్టీల విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధితో పాటు హైదరాబాద్ ఓల్డ్ సిటీలో మౌలిక వసతుల మెరుగుదల, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శాసనసభలో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, కార్యదర్శి బి. షఫీఉల్లా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు దీపావళి కానుక – మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ ధర భారీగా తగ్గింపు



హైదరాబాద్:తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకను ప్రకటించింది. మెట్రో-ఆర్టీసీ కామన్? పాస్ ధరలను భారీగా తగ్గించింది. రూ.8500 ఉన్న నెలవారీ పాస్ ధరను రూ.4 వేలకు తగ్గించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్?లో పోస్ట్ చేశారు. ప్రజలపై రవాణా ఖర్చుల భారం తగ్గించి, సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.సామాన్య ప్రజలకు ఎంతో ఊరటఈ ఉమ్మడి పాస్? ధరల తగ్గింపుతో వినియోగదారులకు రూ.4,500 ఆదా అవుతుంది. రోజువారీ వినియోగదారులకు రూ.125 ఆదా అవుతుంది. నవంబర్ 8 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఇందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. ప్రజల సంక్షేమం, ప్రయాణికుల ఆర్థిక ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు ఎంతో ఊరటనిస్తుందని విశ్వసిస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు."ప్రస్తుతం రోజువారీగా ఉన్న కామన్ పాస్? ధరను రూ.400 నుంచి రూ.275కు తగ్గించాం. ఇందులో రూ.200 మెట్రో ప్రయాణానికి, రూ.75 ఆర్టీసీ సంస్థకు కేటాయించాం. ఈ పాస్ ద్వారా రోజుకు 4 సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది. ప్రస్తుతం రూ.8,500గా ఉన్న నెలవారీ మెట్రో-ఆర్టీసీ ప్రయాణ పాస్ ధరను రూ.4,000కు తగ్గించాం. ఇందులో రూ.3,000 మెట్రోకు, రూ.1,000 ఆర్టీసీ ప్రయాణానికి కేటాయించాం. ఈ పాస్ ద్వారా నెలలో గరిష్ఠంగా 50 ట్రిప్పులకు అనుమతి ఉంటుంది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఎలాంటి పరిమితులు ఉండవు" – పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ మంత్రిఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో మెట్రో రైళ్లతో పాటు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లోనూ ప్రయాణం కోసం ఈ కామన్? పాస్‌ను గత నెలలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ముందుగా నిర్ణయించిన ధరలు అధికంగా ఉండటంతో ప్రయాణికుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా నెలవారీ పాస్ ధర రూ.8,500గా నిర్ణయించడంతో అనుకున్నంతగా స్పందన రాకపోగా, సోషల్? మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి.ఈ నేపథ్యంలో ధరలు తగ్గించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మెట్రో రైలు సలహాదారు ఎన్వీఎస్ రెడ్డితో చర్చలు జరిపారు. ఆ ధరను రూ.4,000కు పరిమితం చేయాలని ప్రతిపాదించారు. ఇందులో ఆర్టీసీకి రూ.1,000, మిగిలిన రూ.3,000 మెట్రోకు కేటాయించేలా ఒప్పందానికి వచ్చారు.

'కూకట్‌పల్లిలో ఒక్క ఎకరం అమ్మలేదు'.. ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవరం సవాల్



హైదరాబాద్, నవంబర్ 6: కూకట్‌పల్లి భూములకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు సవాల్ విసిరారు. ఏబీఎన్ ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలో తాము ఒక్క ఎకరం కూడా అమ్మలేదని.. నిరూపిస్తే వాళ్ల ఇంట్లో ఊడిగం చేస్తానంటూ ఏబీఎన్ వేదికగా ప్రభుత్వానికి ఛాలెంజ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హైదరాబాద్ నగరంపై కనీస అవగాహన లేదని విమర్శించారు.మియాపూర్ భూముల కోసం తాము పోరాడితే.. ఆర్డర్ కాపీ రాకముందే భూముల వేలానికి సిద్ధమయ్యారంటూ ప్రభుత్వంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ బోర్డ్ భూములను ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రూ.50 కోట్లు చెరువుల మీద పెట్టి.. వేల కోట్ల విలువగల భూములు అమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. పేదలకు సంబంధించిన భూములు అమ్ముతున్నారని.. ఈ విషయంలో ఎట్టిపరిస్థితిలో ఊరుకునేది లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యాఖ్యానించారు.

ఓపీఎస్, సీపీఎస్ కోరుతూ.. ఓయూలో 1500 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ర్యాలీ




హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ సిబ్బంది ఉద్యమిస్తోంది. సుమారు 1500 మంది బోధనేతర సిబ్బంది.. నవంబర్ 4వ తేదీన వర్సిటీలో భారీ ర్యాలీ తీయనున్నారు. వర్సిటీలో శ్రమదోపిడీ జరుగుతోందని నాన్ టీచింగ్ స్టాఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ తన ప్రకటనలో ఆరోపించింది. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌ను బోధనేతర ఉద్యోగులు వ్యక్తం చేశారు. 2004 తర్వాత నియమితులైన వారికి సీపీఎస్ పెన్షన్ విధానం ఇవ్వాలని కోరుతున్నారు. ఎన్జీవోస్, టెక్నికల్, ఎంప్లాయిస్ అసోసియేషన్లకు సంబంధించిన అన్ని ఇంటర్నల్ నోటిఫికేషన్లు ప్రమోషన్లను భర్తీ చేయాలన్నారు. ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్, సీపీఎస్ విధానాలను అమలు చేయాలని నాన్ టీచింగ్ ఉద్యోగులు కోరుతున్నారు. వర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు వరకు ఉద్యోగులు ర్యాలీ తీయనున్నారు.

తెలంగాణ సీఐడీ చేతికి సరికొత్త అస్త్రం – ఎంతమందిలో ఉన్నాక్షణాల్లో నేరస్థుల గుర్తింపు!

హైదరాబాద్:అత్యాధునిక టెక్నాలజీ వినియోగంలో ముందుంటున్న తెలంగాణ పోలీసుల చేతిలో మరో అధునాతన నేర పరిశోధన అస్త్రం వచ్చి చేరింది. ఫేస్ రికగ్నిషన్‌లో కీలకమైన అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్‌ను తాజాగా సమకూర్చుకున్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే దర్యాప్తు అధికారులు ఈ సెర్చ్‌టూల్‌ను వినియోగించే సదుపాయం గురువారం నుంచి అందుబాటులోకి వచ్చింది.
నేర ఛేదనలో కీలకం కానున్న సరికొత్త టూల్‌పాత నేరస్థులు, అనుమానితుల గుర్తింపులో ఈ అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్ కీలకం కానుంది. ఉదాహరణకు జన సమర్థం ఎక్కువగా ఉండే ప్రాంతంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండటం అక్కడే ఉన్న ఓ పోలీస్ అధికారి కంటపడింది. అతడు కరడుగట్టిన పాత నేరస్థుడనే అనుమానంతో వెంటనే అతడి ఫొటో తీసి దాన్ని తన స్మార్ట్?ఫోన్?లో ఉన్న ఓ యాప్‌లో అప్‌లోడ్ చేశారు.15 సెకన్లలోనే అతడి క్రైమ్ హిస్టరీ సెల్‌ఫోన్ తెరపై ప్రత్యక్షమైంది. ఇంటర్? స్టేట్? నేరస్థుడైన అతడిపై గతంలో 10 కేసులతో పాటు నాన్ బెయిలబుల్ వారంట్లు పెండింగ్‌లో ఉన్నట్లుగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. పోలీస్? స్టేషన్?కు తీసుకెళ్లి విచారించడంతో భారీ చోరీకి పథకం రచించి హైదరాబాద్ నగరం వచ్చినట్లు తేలింది. ఈ సరికొత్త టూల్? ఇలాంటి నేరాలు ఎన్నింటినో కట్టడి చేసేందుకు పోలీసులకు ఉపకరిస్తుంది.క్షణాల్లో నేరస్థులను గుర్తించేలాతెలంగాణ సీఐడీ డేటాబేస్‌లో ఉన్న దాదాపు 9.8 లక్షల మంది పాత నేరస్థుల ముఖాలతో పాటు నేర రికార్డులను ఈ టూల్ ద్వారా అనుసంధానించారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన పాత నేరస్థులతో పాటు ఇప్పటికే తెలంగాణ పోలీస్ రికార్డుల్లో ఉన్న కరడుగట్టిన అంతర్రాష్ట్ర నేరస్థుల ఫొటోలు, వివరాలు ఈ జాబితాలో ఉన్నాయి.క్షేత్రస్థాయిలో ఎవరైనా అనుమానితుడు పోలీసుల కంట పడినట్లయితే అక్కడికక్కడే క్షణాల్లో అతడిపై ఏమైనా నేరచరిత్ర ఉందా అని తెలుసుకోవడం సులభతరం అవుతుంది. గతంలో అయితే అలాంటి అనుమానితుడిని ఫొటో తీసి సీఐడీ హెడ్? క్వార్టర్?కు పంపేవారు. అక్కడి సిబ్బంది తమ డేటాబేస్‌లోని ఫొటోలతో సరిపోల్చి చెప్పాల్సి వచ్చేది. దీనివల్ల కాలయాపన జరిగేది. తాజాగా అందుబాటులోకి వచ్చిన టూల్‌తో ఈ సమస్య ఉండదు.వీడియోలతోనూ శోధించవచ్చుసీసీటీఎన్ఎస్(క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్), దర్పణ్ సహా నేర పరిశోధనకు అందుబాటులో ఉన్న వనరుల నుంచి సేకరించిన సుమారు 9.8 లక్షల ఫొటోలు, వివరాలతో కూడిన డేటాబేస్‌ను ఈ టూల్ శోధిస్తుంది. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే పోలీసులు, ఫొటోలు మాత్రమే కాకుండా వీడియో క్లిప్‌లను సైతం పంపించొచ్చు.వాటినీ యాప్ ఫేషియల్ డేటాబేస్‌లో వేగంగా శోధించగలుగుతుంది. ఈ యాప్‌ను వినియోగించిన సమయం, తేదీ, లొకేషన్?తో పాటు శోధన కార్యకలాపాల వివరాలు నిక్షిప్తమవుతాయి. టూల్ వినియోగంలో జవాబుదారీతనం పెంచేందుకు జియోట్యాగ్డ్? ఆడిట్ ట్రయల్?ను నిర్వహించనున్నారు.

హైదరాబాద్‌లో కమ్ముకుంటున్న చిమ్మచీకట్లు – ఈ నగరానికి ఏమైంది?

హైదరాబాద్ : కాలనీలు, ముఖ్యమైన? రహదారులు అనే తేడా లేకుండా హైదరాబాద్?లో పలు ప్రాంతాల్లో చిమ్మచీకట్లు నెలకొంటున్నాయి. క్యూర్ (కోర్? అర్బన్ రీజియన్) పరిధిలోని 3 మున్సిపల్ కార్పొరేషన్లలో వీధిలైట్ల నిర్వహణకు సంబంధించిన టెండర్?ను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్లే ఈ సమస్యకు ప్రధాన కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు, గంజాయి బ్యాచ్?ల ఆగడాలు, చోరీలు, దారి దోపిడీలు, ఆకతాయిల వేధింపులు వెలుగు చూస్తున్న సమస్యపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' క్షేత్రస్థాయి పరిశీలన కథనం.రెండేళ్లుగా అంధకారమే హైదరా బాద్ నగరంలో 29 మే 2017 నుంచి ఏప్రిల్ 2024 వరకు కాంట్రాక్టులో భాగంగా ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ వీధిలైట్ల నిర్వహణను చూసింది. టెండర్ గడువు పూర్తయ్యాక మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సర్కిళ్ల వారీగా కాంట్రాక్టర్లను నియమించుకుని అధికారులు నిర్వహణ పనులను పర్యవేక్షిస్తున్నారు. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు సమయంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లను జీహెచ్ఎంసీ తిరిగి వారి మాతృ సంస్థకు పంపింది. సివిల్ ఇంజినీర్లకు అదనపు బాధ్యతగా వీధి లైట్ల నిర్వహణను అప్పగించడంతో వారు వాటిని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. నిర్వహణ చూడటానికి అవసరమైన పరికరాల



కొనుగోలు చేయడం కూడా నిలిచిపోయింది. ఎందుకు కొనట్లేదని ఇంజినీర్లను వివరణ కోరితే, కొత్త నిర్వహణ ప్రాజెక్టు టెండరు ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు.గంజాయి ముఠాలుసీతాఫల్‌మండి జంక్షన్? నుంచి ఇఫ్లూ(ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ) మీదుగా తార్నాక, ఓయూ రోడ్లపై ఒక్క లైటూ వెలగట్లేదు. అదే అదనుగా ఇక్కడ యువకులకు గంజాయి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని, తాగిన మత్తులో కొందరు రోడ్లపై వాహనాలు వెళుతున్న క్రమంలో నానా హంగామా చేస్తున్నారంటూ స్థానికులు తీవ్రంగా గగ్గోలు పెడుతున్నారు.బేగంపేట మారిగోల్డ్ హోటల్ నుంచి సత్యం సినిమా టాకీస్ వరకు, బేగంపేట ఫ్లైఓవర్? నుంచి సికింద్రాబాద్ వరకు ప్రధాన రహదారిపై ఏ మాత్రం లైట్లు వెలగట్లేదు. సుచిత్ర హైవేపై దిగి, కాలినడకన డెయిరీఫామ్ రోడ్డుకు వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సి వస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి రోడ్డు అంధకారంగా మారింది.అశోక్‌నగర్, ముషీరాబాద్ ఎక్స్‌రోడ్డు జంక్షన్?, రాంనగర్ రహదారిలో ఆర్నెల్లుగా లైట్లు వెలగట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి మాదాపూర్ వరకు పూర్తిగా చీకటిగా ఉంటోంది. ఆర్టీసీ క్రాస్? రోడ్డు స్టీలు వంతెన, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 స్టీలు బ్రిడ్జి, దుర్గం చెరువు బ్రిడ్జిపైనా చీకటిగానే ఉంటోంది. హిమాయత్‌నగర్-నారాయణగూడ, వైఎంసీఏ గ్రౌండ్-కోఠి, రాణిగంజ్-సికింద్రాబాద్, బషీర్‌బాగ్, బర్కత్‌పురా, చిలకగూడ ఎక్స్‌రోడ్డు నెలల తరబడి చీకటిమయంలోనే ఉన్నాయి.9 వేల ఫిర్యాదులుజీహెచ్?ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్? కార్పొరేషన్ల పరిధిలో వీధి దీపాలపై 9 వేల ఫిర్యాదులు పెండింగులో ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రజావాణి ఎక్స్ 'మైక్యూర్ మొబైల్ యాప్'లో వచ్చే వినతులను కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో లైమర్లు లేకపోవడంతో 24 గంటల పాటు లైట్లు వెలుగుతూనే ఉంటున్నాయి. మాన్యువల్‌గా లైట్లను వెలిగించాల్సిన ప్రాంతాలకు సంబంధింత లైన్‌మెన్లు వెళ్లడం లేదు.

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు.. 100 లీటర్ల సీజ్


హైదరాబాద్, నవంబర్ 6:



భాగ్యనగరంలో కల్తీ పాల తయారీ కలకలం రేపుతోంది. కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు పక్కా సమాచారంతో సదరు కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై ఎస్‌వోటీ మహేశ్వరం జోన్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడిని కలిపి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా ఇలా తయారు చేసిన కల్తీ పాలను హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో బయటపడింది.కల్తీ పాల తయారీ, సరఫరా చేస్తున్న ఆండే శ్రీశైలంను(43) కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు శ్రీశైలం.. పోచారం గ్రామంలో నివాసం ఉంటూ పాల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో100 లీటర్ల కల్తీ పాలతో పాటు1 లీటర్ హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడి ప్యాకెట్లు 35(ఒక్కొటి కిలో) అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కల్తీ పాలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారి పట్ల కఠిన చర్యలు తప్పని పోలీసులు హెచ్చరించారు.

అక్రమాస్తుల కేసులో డీఎస్పీ భీమ్ రెడ్డికి షాక్.. బినామీ ఆస్తుల అటాచ్

హైదరాబాద్, నవంబర్ 6: నగరంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌లో ఉన్న డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డికి ఆదాయపు పన్ను శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. ఆయనకు చెందినవిగా భావిస్తున్న బినామీ ఆస్తులపై కీలక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సుమారు రూ.59.4 లక్షల విలువైన ఆస్తులను అధికారులు అటాచ్ చేశారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలోని ముత్తంగి బృందావన్ గార్డెన్స్‌లో 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు ఇళ్లను గుర్తించి జప్తు చేశారు. రికార్డుల్లో ఒక్కో ఇంటి విలువ రూ.14.2 లక్షలుగా నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఇళ్లను జీపీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ జి.కల్యాణ్ బాబు 2023 జూలైలో ఇంద్రకిరణ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఐటీ విచారణలో వెల్లడైంది. అనంతరం ఎలాంటి నగదు చెల్లింపులు జరగకుండానే ఇళ్లను ఇంద్రకిరణ్ పేరుతో బదిలీ చేసినట్లు అధికారులు ఆధారాలు సేకరించారు. ఇంద్రకిరణ్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ ఆస్తుల వెనుక అసలు లబ్ధిదారుడు డీఎస్పీ భీమ్ రెడ్డేనని అధికారులు గుర్తించినట్లు సమాచారం.



క్యూర్ పరిధిలో ఊరిస్తున్న అదృష్టం – కొందరు లబ్ధిదారులు వెనక్కి తగ్గడంతో మళ్లీ లాటరీ తీయనున్న అధికారులు

సొంతింటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఇప్పటికే ఎంతో మంది లబ్ధి పొందారు. అయితే ఈ పథకాన్ని క్యూర్ పరిధిలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. దానికి అనుగుణంగానే సన్నాహాలు చేశారు. 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' కోసం వేలాది దరఖాస్తులు అందాయి. వీటిని పలు దశల్లో పరిశీలించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే ఎంపికైన వారిలో కొందరు ఆర్థిక కారణాలు లేదా ఇతర కారణాల వల్ల వెనక్కి తగ్గారు. దాంతో వారి స్థానంలో మరికొందరిని మళ్లీ లాటరీ తీసి ఎంపిక చేయనున్నారు.తప్పుకున్న లబ్ధిదారులు నిర్మించనున్న ఫ్లాట్ల సంఖ్యకు సరిపడా



లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ, డబ్బు చెల్లించే సమయంలో కొందరు తప్పుకున్నారు. మొదటి దశలో ప్రకటించిన 16 నియోజక వర్గాల్లో ఒకటి-రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్నింటిలోనూ మళ్లీ లాటరీ నిర్వహించాల్సి వచ్చింది. నియోజకవర్గంలో నిర్మించనున్న 480 ఫ్లాట్ల కోసం (సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 140 ఫ్లాట్లు) లబ్ధిదారులను ఎంపిక చేశారు.అంతేకాకుండా ప్రతి నియోజకవర్గానికి గరిష్ఠంగా 120 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసి వెయిటింగ్ లిస్ట్?లో ఉంచారు. ఇలా చేసినప్పటికీ, అనేక నియోజకవర్గాల్లో ఫ్లాట్ల కోసం ఎంపికైన వారు అనర్హులుగా తేలారు. వెయిటింగ్ లిస్టులో ఉన్నవారిని వారి స్థానంలో చేర్చినప్పటికీ, మొత్తం ఫ్లాట్లకు సరిపడా లబ్ధిదారులు లేరు. దీనివల్ల మళ్లీ లాటరీ నిర్వహించడం అనివార్యమైంది.దాదాపు అన్నీ నియోజక వర్గాల్లో లాటరీ లాటరీ ప్రక్రియ మొదలైనప్పుడు, ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రమే మళ్లీ లాటరీ అవసరమవుతుందని అధికారులు భావించారు. కానీ, దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒకవేళ దరఖాస్తుదారుడు తప్పు నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లయితే వారు లాటరీలో గెలిచినప్పటికీ వారిని పరిగణనలోకి తీసుకోరు. ఒకవేళ వారు నిజంగానే అర్హులని తేలితే వారు ప్రస్తుతం ఉంటున్న నియోజకవర్గంలో నిర్మిస్తున్న టవర్లలో ప్రాధాన్యత కల్పించాలని హౌసింగ్ బోర్డు యోచిస్తోంది. మిగిలిన ఫ్లాట్లకు ఈనెల 4న లాటప్రస్తుతం ఖైరతాబాద్‌లో లాటరీ ద్వారా కేటాయించాల్సిన ఫ్లాట్లు చాలా ఉన్నట్లు సమాచారం. (ఇన్‌స్టాల్‌మెంట్లు) చెల్లించిన వారి వివరాలను, ఖాళీగా ఉన్న ఫ్లాట్ల వివరాలను అధికారులు సేకరించారు. దీని ఆధారంగా, 4వ తేదీన ఆన్‌లైన్ ద్వారా లాటరీ నిర్వహించనున్నారు.

జగన్ ఓటు వేయలేదు.. వైసీపీకి పోటీ చేసే సత్తా లేదు



నెల్లూరు, నవంబర్ 6:
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్సీ, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతగా చెప్పుకునే ప్రతిపక్ష హోదాలేని వైసీపీ అధ్యక్షుడు జగన్.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయలేదన్నారు. పోటీచేసే సత్తాలేక.. వైసీపీ నేతలు తప్పులతో నామినేషన్లు వేశారని విమర్శించారు. దమ్ము, ధైర్యం లేక పారిపోయి తమపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కూటమి పార్టీలతోనే అభివృద్ధి, సంక్షేమమని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అందుకే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి పార్టీల నేతలకు ప్రజలు మద్దతు ఇస్తున్నారని చెప్పారు. మున్సిపాల్టీల కంటే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఫలితాలు సాధించ బోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.ఒన్ మినిట్ వీడియోలతో సోషల్ మీడియాలో విషప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ మండిపడ్డారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మంత్రి నారాయణపై లేనిపోని విమర్శలు చేశారని... ఆయా డివిజన్లలో ఎవరు గెలిచారని ప్రశ్నించారు. 'పెట్రోల్ బాంబులు ఎవరు వేశారు. కత్తులతో తరిమింది ఎవరు' అంటూ నిలదీశారు. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి స్వయంగా కారుతో టీడీపీ కార్యకర్తలని చంపేయబోయారని... ఆ సమయంలో ఎదురు తిరగరా అంటూ నిలదీశారు. వైసీపీ చెప్పే అబద్ధాలను ప్రజలు ఎవరూ నమ్మలేదని.. కూటమి నేతల నాయకత్వాన్ని నమ్మారని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పేర్కొన్నారు.

చదువుల తల్లికి అండగా నారా లోకేశ్ - నెల్లూరు బాలికకు మళ్లీ విద్యాభాగ్యం

నెల్లూరు జిల్లా : చదువుకు దూరమై కన్నీరుమున్నీరైన ఓ బాలికకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. తనను చదువుకోనివ్వడం లేదంటూ ఆ బాలిక సోషల్ మీడియాలో చేసిన అభ్యర్థనకు మంత్రి స్పందించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ప్రత్యేకంగా దిశానిర్దేశం చేయడంతో ఆ బాలిక మళ్లీ బడి మెట్లు ఎక్కింది. అధికారుల బృందం స్వయంగా వెళ్లి తండ్రికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో ఆ బాలిక విద్యా ప్రయాణానికి ఉన్న ఆటంకాలు తొలిగిపోయాయి.నెల్లూరు జిల్లా కొండాపురం కేజీబీవీ) పాఠశాలలో ఓ బాలిక పదో తరగతి చదువుతోంది. అయితే, తండ్రి ఆమెను బడి మాన్పించడంతో ఆవేదనకు గురైంది. తనను మళ్లీ చదువుకునేలా చూడాలని కోరుతూ ఎక్స్ వేదికగా ఓ వీడియో పోస్ట్ చేసింది. ఈ వీడియో చూసిన లోకేశ్ చలించిపోయారు. "నా బృందం ఈ వీడియోను నాకు చూపించింది. ఆ చిన్నారి ఆవేదన నా హృదయాన్ని హత్తుకుంది. కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకుని ఆ తండ్రికి



కౌన్సెలింగ్ ఇవ్వాలి. ఆ పాప చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలి" అని ఆయన అధికారులను ఆదేశించారు.అమ్మా కంగారు పడకు నేనున్నాను : ఇదే సమయంలో ఆ చిన్నారికి మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా కొండంత భరోసా ఇచ్చారు. "అమ్మా కంగారు పడకు, నేను నీకు అండగా ఉంటాను. నువ్వు ఎంతవరకు చదువుకోవాలనుకుంటే అంతవరకు చదువుకో. నీ ప్రయాణానికి నా పూర్తి మద్దతు ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్లాను ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.మంత్రి లోకేశ్ ఆదేశాలతో నెల్లూరు జిల్లా యంత్రాంగం వెంటనే రంగంలోకి దిగింది. కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలతో రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖ అధికారుల బృందం ఆ బాలిక ఇంటికి చేరుకుంది. తండ్రితో సుదీర్ఘంగా మాట్లాడి, కౌన్సెలింగ్ ఇచ్చారు. చదువు ప్రాముఖ్యతను వివరించారు. దీంతో ఆయన మనసు మారడంతో, కొండాపురం కేజీబీవీలో ఆ బాలికకు తిరిగి ప్రవేశం కల్పించారు. మంత్రి లోకేశ్ ఆదేశాలకు తక్షణమే స్పందించి బాలికను మళ్లీ పాఠశాలకు పంపిన కలెక్టర్, ఎస్పీలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఆ బాలిక ఉన్నత విద్యా లక్ష్యాలను చేరుకునేలా ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

తెలుగు భాష అమలుపై నివేదిక దాఖలులో నిర్లక్ష్యం - అధికారులపై హైకోర్టు అసంతృప్తి

అమరావతి:ప్రభుత్వ పాలనలో తెలుగు భాష అమలు, తెలుగులో ఉత్తర్వుల జారీ కోసం తీసుకున్న చర్యలపై 'స్థాయి నివేదిక' దాఖలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. స్థాయి నివేదిక దాఖలు చేయాలని జులై 14న ఉత్తర్వులిచ్చామని తెలిపింది. కారణాలేమిటో చెప్పకుండా అధికారులు అదనపు సమయం కోరడాన్ని ఆక్షేపించింది. సంబంధిత శాఖల కార్యాలయాలు ఏపీలోనే కదా ఉంది అని చురకలంటించింది.స్థాయి నివేదిక దాఖలులో జాప్యంపై వివరణ ఇవ్వాలని, తెలుగు అమలు కోసం తీసుకున్న చర్యల పురోగతిని వివరిస్తూ అఫిడవిట్లు వేయాలని సాధారణ పరిపాలనశా ఖ, యువజన సేవలు, పర్యాటక, సాంస్కృతి కశాఖ ముఖ్య కార్యదర్శులను ఆదేశించింది. విచారణను



వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది. ఏపీ అధికార భాషా చట్టం-1966 నిబంధనలు, పాలన భాషగా తెలుగును తీసుకొచ్చే విషయంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను అమలు చేసేలా ఆదేశాలు జారీచేయాలంటూ డాక్టర్ అమలు చేయాలని, లఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు, ప్రభుతఉత్తర్వులు(జీవో) తెలుగులో జారీచేసే లా ఆదేశించాలని అభ్యర్థించారు. 87శాతం ప్రజలకు అర్థం కాని ఆంగ్ల భాషలో జీవోలు, ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జులై 14న ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన ధర్మాసనం ప్రభుత్వ పాలనలో తెలుగు భాష అమలు కోసం తీసుకున్న చర్యలేమిటో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్థాయి నివేదిక దాఖలు చేయాలని స్పష్టం చేసింది. గురువారం ఈ వ్యాజ్యం హైకోర్టులో విచారణకు రాగా, పిటిషనర్ తరఫున న్యాయవాది కారుమంచి ఇంద్రనీల్‌బాబు వాదనలు వినిపించారు. గత ఆదేశాల మేరకు అధికారులు స్టేటస్ రిపోర్టు దాఖలు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు దాఖలు చేయలేదని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం తరఫున ఏజీపీ స్పందిస్తూ స్థాయి నివేదిక దాఖలుకు మరికొంత సమయం కావాలని కోరారు. కారణాలు చెప్పకుండా సమయం కోరడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది.

కురుపాం గురుకుల ఘటనపై ఏబీఎన్ కథనం.. స్పందించిన మంత్రి సంధ్యారాణి

పార్వతీపురం మన్యం, నవంబర్ 6:
జిల్లాలోని కురుపాం గురుకుల పాఠశాల ఘటనపై ఏబీఎన్‌లో వచ్చిన కథనం ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించింది. విద్యార్థినుల అస్వస్థతపై స్పందించిన మంత్రి సంధ్యారాణి వెంటనే చర్యలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఏబీఎన్‌తో మంత్రి మాట్లాడుతూ.. మన్యం జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో తక్షణం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కురుపాం గురుకుల విద్యార్థినులకు వైరల్ ఫీవర్స్ వల్లనే వారిని ఆసుపత్రిలో



చేర్చినట్లు చెప్పారు. ప్రస్తుతం పిల్లలందరి ఆరోగ్యం బాగుందని.. మెరుగైన వైద్యం అందుతోందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.కాగా.. కురుపాం గురుకుల పాఠశాలలో దాదాపు 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ యాజమాన్యం వెంటనే విద్యార్థులను మాదలింగ పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందజేశారు. గత ఏడాది ఇదే విద్యాసంస్థలో పదుల సంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. వీరిలో ముగ్గురు విద్యార్థినుల మృతి సంచలనం రేపింది.

మగాళ్లైతే రండి రా.. మాల్యవంతంలో వైసీపీ నాయకుల కవ్వింపు

బత్తలపల్లి(అనంతపురం):
వైసీపీ నాయకుల కవ్వింపు చర్యలతో టీడీపీ నాయకులపై ఘర్షణకు దిగిన ఘటన గురువారం సాయంత్రం మండలంలోని మాల్యవంతం, వెంకటగారిపల్లి గ్రామాల్లో జరిగింది. మాల్యవంతం గ్రామంలో పోలింగ్ ముగిసిన తరువాత టీడీపీ నాయకులు ఇళ్లకు వెళ్లుండగా బత్తలపల్లి రహదారిలో టీడీపీ నాయకులను చూసిన వెంకటగారిపల్లి వైసీపీ నాయకులు మగాళ్లైతే మా ఊరికి రండిరా అంటూ కేకలు వేస్తూ కవ్వింపు చర్యలకు దిగి రాళ్లతో రువ్వారు. దీంతో అక్కడే ఉన్న రాష్ట్ర ఫైనాన్స్ డైరెక్టర్ గోనుగుంట్ల విజయ్‌కుమార్ టీడీపీ కార్యకర్తలు ఎవరు ఆవేశపడవద్దని సర్దిచెప్పారు.తర్వాత వెంకటగారిపల్లి చేరుకున్న వైసీపీనాయకులు గ్రామంలోని టీడీపీ కార్యకర్తలు ప్రతాప్, నారాయణస్వామిలపై దాడి చేసి గాయపరిచారు. గాయపడిన వారిని



బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు జక్కంపూటి పురుషోత్తంచౌదరి, ముళ్లగూరి వెంకటేశ్, అమరా, సుబ్బరాయుడు ఆస్పత్రికివెళ్లి టీడీపీ కార్యకర్తలను పరామర్శించారు. వైసీపీకి చెందిన నారాయణస్వామి, కిష్ట గాయపడటంతో ధర్మవరం ఆస్పత్రికి తరలించారు.

కబళించిన 'అర్నబ్', 'మురసు' - ఏపీలో రూ.2,500 కోట్ల పంట నష్టం

అమరావతి:ఐదు నెలలపాటు రెక్కల ముక్కలు చేసుకుని ఎల్‌నినో ముప్పు నుంచి కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలను వారం వ్యవధిలోనే ప్రకృతి కబళించింది. 'అర్నబ్', 'మురసు' తుపానులు కలిసి అన్నదాతను నిండా ముంచేశాయి. తుపాను ధాటికి 5.06లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా. 7.42 లక్షల మంది రైతులను కోలుకోలేని దెబ్బతి శాయి. సుమారు రూ.2,500 కోట్ల పంటనష్టం మిగిల్చాయి. ప్రకృతి ఉగ్రరూపానికి అధికంగా వరిత తర్వాత మిరప, పత్తి, అరటి పంటలకు నష్టం వాటిల్లింది.ఎల్‌నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నా వాటిని ఎదుర్కొంటూ పంటలు సాగు చేసిన రైతులను తుపానులు తల్లడిల్లేలా చేశాయి. మొదట అర్నబ్, తర్వాత వచ్చిన మురసు తుపాను రైతుల కష్టాన్ని వారం వ్యవధిలోనే తుడిచి పెట్టేశాయి. వ్యవసాయ, ఉద్యాన పంటల్ని నీటముంచాయి. వరితోపాటు పత్తి, మిరప, కూరగాయ పంటలే కాకుండా అరటి, బొప్పాయి తదితర పండ్ల తోటల్ని ఈదురుగాలులతో నేలమట్టం చేశాయి. 1.43లక్షల హెక్టార్లలో : అర్నబ్ తుపాను



కారణంగా 16 జిల్లాల్లో 3.33లక్షల హెక్టార్లలో 4.63లక్షల మంది రైతులు సాగు చేసిన పంటలు దెబ్బతిన్నట్లు అంచనా. 80,822 మందికి సంబంధించి 23,383 హెక్టార్లలో ఉద్యాన పంటలు సైతం దెబ్బతిన్నాయి. మురసు తుపాను ధాటికి 1.43లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. 6,748 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. అధికశాతం పొలాలు ఇంకా నీటి ముంపులోనే ఉన్నాయి. పలు జిల్లాల్లో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి.వారం ఆగితే వరి చేతికొచ్చేది. నవంబరు మొదటి, రెండో వారంలో వరి కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలనే ఆలోచనలో రైతులు ఉండగా, ఇంతలోనే రెండు తుపానులు విరుచుకు పడ్డాయి. ఫలితంగా 4.56లక్షల హెక్టార్లలో వరి దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. మొత్తం దెబ్బతిన్న పంటల విస్తీర్ణంలో 90శాతం వరి ఉంది. ఎకరాకు 45వేలకు పైగా రైతులు నష్టపోయారు. తిండి గింజలకూ మిగల్లేదనే ఆవేదన అధికశాతం అన్నదాతల్లో వ్యక్తమవుతోంది. సాగు చేసినవారిలో 70 నుంచి 80శాతం కౌలు రైతులే. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టారు. మొత్తం పెట్టుబడిని నష్టపోయామని వాపోతున్నారు.
2,980 హెక్టార్లలో మిరప : మురసు తుపాను ధాటికి మిరప, పత్తి తదితర మెట్ట పంటలు వేసిన రైతులూ తీవ్రంగా నష్టపోయారు. ఎల్‌నినో ప్రభావంతో నీరు అందుబాటులో లేకపోవడంతో ట్యాంకర్లతో నీటిని తెచ్చి మిరప మొక్కలు నాటారు. కష్టనష్టాలకోర్చి సాగు చేశారు. కుండపోత వర్షాలతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మిరప మొక్కలు నీటిలో మునిగాయి. ప్రాథమిక అంచనా ప్రకారం 2,980 హెక్టార్లలో మిరప దెబ్బతింది. ఖరీఫ్ ఆరంభం నుంచి ఎదగని పత్తి సెప్టెంబరులో కురిసిన వర్షాలకు కాస్త ఊపిరిపోసుకుంది.ఒక కాపు వస్తుందనే ఆశతో రైతులు ఎరువులు వేసి పురుగుమందులు పిచికారీ చేశారు. తుపాను ధాటికి కాపు దశలోని పత్తి కూడా దెబ్బతింది. సుమారు 25వేల హెక్టార్ల వరకు దెబ్బతిని ఉంటుందని అంచనా. అరటి రైతుకు తీవ్ర నష్టం జరిగింది. అర్నబ్ ప్రభావంతో 23,383 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లగా అందులో అత్యధికంగా 15,600 హెక్టార్లలో అరటి నేలమట్టం అయింది. కృష్ణా, ఎన్టీఆర్?, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఉభయ గోదావరి, ఏలూరు, కోనసీమ తదితర జిల్లాల్లో నష్టం అధికంగా ఉంది. అర్నబ్, మురసు తుపానుల కారణంగా నష్టపోయిన ప్రాంతాల్లో పంటల బీమా క్లెయిమ్‌లు త్వరగా పరిష్కరించి రైతులకు పరిహారం అందేలా చూడాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలాని సమూన్ సూచించారు. పంటల బీమా క్లెయిమ్‌ల పరిష్కారంపై ప్రణాళికశాఖ, నిక్, ఆప్కాస్, ఉద్యాన, వ్యవసాయ, ఇక్రిశాట్ అధికారులతో మంగళగిరి కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు.

పోలవరం ప్రాజెక్టు పూర్తికి గడువు పెంపు అధ్యయనానికి ఐదుగురితో కమిటీ

అమరావతి:పోలవరం తొలిదశ కచ్చితంగా ఎప్పుడు పూర్తి అవుతుందో తేల్చి చెప్పేందుకే ఆ ప్రాజెక్టు అథారిటీ (ప్రాూ) ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఆ కమిటీని కోరింది. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, డిజైన్ల ఆమోదం, ఏ విభాగంలో పని పరిమాణం ఎంతుంది? 2027 మార్చి నెల దాటి ఇంకా ఎంతకాలం సమయం పడుతుంది? అన్న అంశాలను కమిటీ అధ్యయనం చేయాల్సి ఉంటుంది.ఆ నివేదిక ఆధారంగా పోలవరం పనుల గడువు పెంచేలా కేంద్రజల్‌శక్తిశాఖ అనుమతి కోసం అథారిటీ లేఖ రాయాలి. ఆ అనుమతి ఉంటేనే 2027-28 ఆర్థిక సంవత్సరంలోనూ కేంద్రం ఇచ్చే నిధులు ఖర్చు చేసేందుకు వీలు ఉంటుంది. ఈ మేరకు పీపీఏ సీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కమిటీలో పీపీఏ సభ్య కార్యదర్శి, పోలవరం అథారిటీ చీఫ్ ఇంజినీరు (ప్లానింగు, డిజైన్), రాష్ట్ర జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్, వ్యాప్కోస్ జనరల్ మేనేజర్, పునరావాస కమిషనర్‌లను సభ్యులుగా నియమించారు. కిందటి నెలలో కేంద్రజల్‌శక్తి కార్యదర్శి పోలవరంపై సమీక్షించిన సందర్భంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది.ఎందుకీ కమిటీ? : పోలవరం ప్రాజెక్టు తొలిదశకు కేంద్రం రూ.30,436.95 కోట్లతో అంచనాలను 2024 జూన్ తర్వాత సవరించింది. ఈ ప్రాజెక్టులో +41.15 మీటర్ల ఎత్తులో నీరు నిలిపేందుకు వీలుగా



ఈ నిధులు మంజూరు చేసింది. అప్పటి వరకు ఇచ్చిన నిధులు పోను రూ.12,157.53 కోట్లు ఇచ్చేందుకు, అదీ అడ్వాన్సుగా అందజేసేందుకు కేంద్రం అనుమతించింది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్రం తీసుకున్న కీలక నిర్ణయం ఇది.కేంద్ర మంత్రి మండలి ఈ నిధులు ఇచ్చేందుకు అనుమతిస్తూ ప్రాజెక్టు తొలిదశను 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని గడువు విధించింది. ఒక వేళ ఆలస్యమైతే ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలని షరతు విధించింది.2026 మార్చి ఆఖరుకు పూర్తయ్యే పరిస్థితులు లేకపోవడంతో 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయాలంటూ ఈ ఏడాది మార్చిలో కేంద్ర జల్‌శక్తి అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యాం నిర్మాణం వేగంగా సాగుతున్నా 2027 మార్చి ఆఖరుకు ఎంత వరకు పూర్తవుతుందనేది కాస్త అనుమానమే. 2027 జూన్ నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయగలమనే నమ్మకం అధికార యంత్రాంగంలో కనిపిస్తోంది. ఇందుకు కేంద్రం నుంచి గడువు పెంపు ఉత్తర్వులు అందుకోవాల్సి ఉంటుంది.2027 మార్చి 31 వరకే ఖర్చు చేసే అవకాశం : అంచనాల సవరణ కమిటీ ఆమోదం, అనుమతి మేరకు 2027 మార్చి 31 వరకే నిధులు ఖర్చు చేసేందుకు అవకాశం ఉంది. తదుపరి ఆర్థిక సంవత్సరంలోకి అంటే 2027-28లో పోలవరంపై ఖర్చు చేయాలంటే కేంద్రం నుంచి ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో తదుపరి ఆర్థిక సంవత్సరంలో రక్షణ పనులకు సంబంధించిన అంశాలు పరిశీలించాలి. 2027 మార్చి తర్వాత ఎంత కాలానికి పూర్తి చేయగలరు? అందుకు తగ్గ వనరులు ఉన్నాయా?లేదా? అన్న అంశమూ పరిశీలించాలి. అలాగే భూసేకరణ, పునరావాస కాలనీల నిర్మాణ వాస్తవ పరిస్థితులు పరిశీలించి, ఎప్పటికి పూర్తి అవుతాయో తేల్చాలి. చేయబోయే పనులన్నీ రూ.30,436.95 కోట్ల పరిధిలోనే ఉండాలి. పోలవరం పనుల గడువు పెంపు కోరుతూ కేంద్రజల్‌శక్తికి నివేదించేందుకు వీలుగా ఈ నివేదిక ఉండాలి.

ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల లీ పోలింగ్.. కర్నూలు జిల్లాలో అత్యధిక ఓటింగ్



అమరావతి, నవంబరు 6 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రీ పోలింగ్ ప్రక్రియ (శుక్రవారం) కొనసాగుతోంది. ఏపీవ్యాప్తంగా మొత్తం 211 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఇవాళ మధ్యాహ్నం 1 గంట వరకు సగటున 41.74 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటలకు 12.56 శాతం, ఉదయం 11 గంటలకు 26.95 శాతంగా పోలింగ్ రికార్డైంది .అత్యధికంగా కర్నూలు జిల్లా కోసిగి, అర్లబండలో 53.35 శాతం పోలింగ్ నమోదైంది. మార్కాపురం జిల్లా పుల్లలచెరువు, గంగవరంలో 51.19 శాతం పోలింగ్ శాతం రికార్డు అయింది. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో 49.9 శాతం, పల్నాడు జిల్లా క్రోసూరు, అండుకూరులో 39.37 శాతం, అనంతపురం జిల్లా కుదేరు, మరుట్లలో 39.29 శాతం, ఏలూరు జిల్లా జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడులో 32.23 శాతం పోలింగ్ నమోదు అయింది. అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం, పొన్నంలో 26.82 శాతం పోలింగ్ రికార్డు అయింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com